

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 19 జనవరి 2026 | 16 పేజీలు


# మందు.. విందు..

# షురూ



**మున్సిపాలిటీలలో ముందస్తుగా షురూ అయిన.. జోర్దార్ దావత్‌లు..**

**చిచ్చ.. రిజర్వేషన్లలో నాకు అన్యాయం జరిగింది.. మనం గెలుపు లేకపోయిన పర్వాలేదు.. వాళ్లు మాత్రం గెలవకుండా చూడాలి..**

2లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు సిద్ధం కావడంతో రాష్ట్ర ఎన్నికల కమీషన్ శనివారం రోస్టర్ విధానంలో కార్పోరేషన్లకు, మున్సిపాలిటీలకు కార్పోటర్లు, వార్డు కౌన్సిలర్లు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్‌లు ప్రకటించడంతో ఒక్కసారిగా మరోమారు పట్టణాలలో ఎన్నికల సందడి మొదలైంది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో చైర్మన్ గిరిలతో పాటు వార్డు కౌన్సిలర్లు రోస్టర్ విధానంలో రిజర్వేషన్లు ప్రకటించడంతో అనేక మంది రాజకీయ పార్టీల నేతల భవితవ్యలు తలకిందులయ్యాయి. మరికొందరు మున్సిపల్ చైర్మన్ కోసం కలలు కనగా,.. అనేక మంది వార్డు కౌన్సిలర్ల కోసం కలలు కన్నారు. ఏది దక్కకపోవడంతో అనేక మంది కౌన్సిలర్లు వేరే వార్డులపై దృష్టి సారించి వలసలు పోతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీల అధినాయకులు రిజర్వేషన్లకు అనుగుణంగా గెలుపు గుర్రాల కోసం వార్డుల వారిగా వడపోత విధానంలో మునిగితేలుతున్నారు.

# రాములోరి గుట్టంతా భక్త జనసంద్రం



2లో

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు.. ఘనంగా మాఘ అమవాస్య జాతర**

**స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేష్ బి గితే**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయిన మామిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయ ఆవరణలో మాఘ అమవాస్య జాతరను పురస్కరించుకోని రాములగుట్ట భక్త జనసంద్రమైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ జిల్లాలు, మండలాల నుండి సుమారు 70వేలకు పైగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోన్నారు. భక్తుల దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బారికెడ్లను ఏర్పాటు చేయడంతో క్యూలైన్‌లో వెళ్లి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# సోషల్ వార్

# డిజిటల్ తెరపై టికెట్ వేట..



- నియోజకవర్గ గడప కంటే..
- నెటిజన్ల వాల్‌పైనే ఎక్కువ కసరత్తు
- అధిష్టానం కంటిపడేందుకు సరికొత్త ఎత్తుగడలు
- గ్రాఫిక్స్ జిమ్మిక్కులు.. పెయిడ్ ప్రమోషన్ల హోరు..
- క్షేత్రస్థాయిలో లేని బలం నెట్టింట్లో సాధ్యమేనా?

2లో

**ఆశావాహుల సోషల్ మీడియా యుద్ధం!**

గోదావరిఖని ,ప్రభాతవార్త: రాజకీయ క్షేత్రం ఇప్పుడు రణరంగంగా మారింది. అయితే ఈ యుద్ధం వీధుల్లో కాదు.. స్మార్ట్‌ఫోన్ తెరలపై సాగుతోంది. ఎన్నికల నగారా మోగకముందే ఆశావాహుల ఆరాటం డిజిటల్ రూపం దాల్చింది. నిన్నటి వరకు గ్రామాల్లో రచ్చబండల వద్ద కనిపించిన నేతలు, ఇప్పుడు ఫేస్‌బుక్ లైవ్‌ల్లో దర్శనమిస్తున్నారు. గోడలపై రాతలు కనుమరుగై.. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా హ్యాష్‌ట్యాగులు హోరెత్తుతున్నాయి. టికెట్ వేటలో ఉన్న ఆశావాహులు తమ ఉనికిని చాటుకోవడానికి, అధిష్టానం దృష్టిని ఆకర్షించడానికి సోషల్ మీడియాను ఒక ప్రధాన అస్త్రంగా మార్చుకున్నారు.

# కేటీఆర్‌కు హ్యాట్రిక్ విజయాన్ని కానుకగా ఇద్దాం

**జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్**

**మున్సిపల్ ఎన్నికల నగారా.. శ్రేణులకు సమరశంఖం**



16లో

# కరెంటు కష్టాలు..

16లో



- కాలిపోతున్న కరెంటు మోటార్లు
- ఎండిపోతున్న పంట పొలాలు
- పట్టించుకోని కరెంటోళ్లు
- 13 నెలలుగా లో వోల్టేజ్ సమస్య
- రైతు పట్ల చులకనగా చూస్తున్న సెస్ ఏఈ
- ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న రైతులు

# డిజిటల్ తెరపై టికెట్ వేట..

**ఆశావాహుల సోషల్ మీడియా యుద్ధం!**
**నియోజకవర్గ గడప కంటే..**
**నెటిజన్ల వాల్‌పైనే ఎక్కువ కసరత్తు**
**లైకుల వెల్లువ.. షేర్ల జోరు..**
**అధిష్టానం కంటపడేందుకు సరికొత్త ఎత్తుగడలు**
**గ్రాఫిక్స్ జిమ్మిక్కులు.. పెయిడ్ ప్రమోషన్ల హోరు..**
**క్షేత్రస్థాయిలో లేని బలం నెట్టింట్లో సాధ్యమేనా?**

గోదావరిఖని ,ప్రభాతవార్త: రాజకీయ క్షేత్రం ఇప్పుడు రణరంగంగా మారింది. అయితే ఈ యుద్ధం వీధుల్లో కాదు.. స్మార్ట్‌ఫోన్ తెరలపై సాగుతోంది. ఎన్నికల నగారా మోగకముందే ఆశావాహుల ఆరాటం 'డిజిటల్' రూపం దాల్చింది. నిన్నటి వరకు గ్రామాల్లో రచ్చబండల వద్ద కనిపించిన నేతలు, ఇప్పుడు ఫేస్‌బుక్ లైవ్‌ల్లో దర్శనమిస్తున్నారు. గోడలపై రాతలు కనుమరుగై.. 'ఎక్స్ (ట్విట్టర్) వేదికగా హ్యాష్‌ట్యాగులు హోరెత్తుతున్నాయి. టికెట్ వేటలో ఉన్న ఆశావాహులు తమ ఉనికిని చాటుకోవడానికి, అధిష్టానం దృష్టిని ఆకర్షించడానికి సోషల్ మీడియాను ఒక ప్రధాన అస్త్రంగా మార్చుకున్నారు.

**డిజిటల్ దండయాత్ర..లైకులే ప్రాణాధారం!**

ఒకప్పుడు రాజకీయ నాయకుడి బలం అతను సేకరించిన జనసందోహాన్ని బట్టి కొలిచేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఎవరి పోస్ట్‌కు ఎన్ని లైకులు వచ్చాయి, ఎన్ని 'షేర్లు' అయ్యాయి అన్నదే వారి రాజకీయ భవిష్యత్తును నిర్ణయిస్తాయన్న భ్రమలో ఆశావాహులు మునిగి పోతున్నారు. నియోజకవర్గంలో ఒక చిన్న వీధి దీపం వేయించినా, ఎవరికైనా పరామర్శ చేసినా.. అది పది నిమిషాల్లో ప్రొఫెషనల్ ఎడిటింగ్‌తో సోషల్ మీడియాలో ప్రత్యక్షమవుతోంది. ఇందుకోసం ప్రత్యేకంగా పీఆర్ ఏజెన్సీలను, సోషల్ మీడియా టీమ్‌లను నెలకు లక్షల రూపాయలు వెచ్చించి మరీ నియమించుకుంటున్నారు.

**గ్రాఫిక్స్ మాయాజాలం.. హైటెక్ ప్రచారం**

ప్రచార శైలిలోనూ ఊహించని మార్పులు వచ్చాయి. సాదాసీదా ఫొటోల కాలం చెల్లిపోయింది. ఇప్పుడు అంతా సినిమాటిక్ షాట్స్, డ్రోన్ విజువల్స్, స్లో మోషన్ ఎలివేషన్ల హడావుడి కనిపిస్తోంది.

**సినిమాటిక్ ఎంట్రీలు**

నియోజకవర్గంలో పర్యటిస్తున్నప్పుడు నాయకుడు కారు దిగడం దగ్గర నుంచి, ప్రజలతో కరచాలనం చేసే వరకు అంతా ఒక సినిమా రేంజ్‌లో చిత్రీకరిస్తున్నారు భావోద్వేగపూరితమైన సంగీతం, వెనుక గంభీరమైన వాయిస్ ఓవర్‌తో ప్రజల మనిషి.. మన నాయకుడు అంటూ ఊదరగొడు తున్నారు. ప్రత్యర్థులపై విమర్శలు చేయాలన్నా నేరుగా ప్రెస్ మీట్ పెట్టడం కంటే, ఒక వ్యంగ్య చిత్రమో లేదా చిన్న రీల్ చేసో వదలడం ద్వారా యువతను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.

**అధిష్టానం కళ్లలో పడాలనే ఆరాటం**

నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు ఒకెత్తయితే, పార్టీ అగ్రనేతల 'డిజిటల్' దృష్టిలో పడటం మరో ఎత్తు. పార్టీ అధినేత లేదా రాష్ట్ర స్థాయి నాయకులు చేసే ప్రతి పోస్ట్‌కు వెనువెంటనే రిప్లై ఇవ్వడం, వారిని ట్యాగ్ చేస్తూ తమ భక్తిని చాటుకోవడం ఆశావాహులకు నిత్యకృత్యమైంది. "మేము క్షేత్రస్థాయిలో యాక్టివ్‌గా ఉన్నాం" అని అధిష్టానానికి చెప్పుకోవడానికి ఈ సోషల్ మీడియా పోస్టులే సాక్ష్యాలని వారు నమ్ముతున్నారు. కొన్ని పార్టీలు అభ్యర్థుల ఎంపికలో 'సోషల్ మీడియా ఫాలోయింగ్‌ను కూడా ఒక ప్రాతిపదికగా తీసుకుంటున్నాయన్న వార్తలు ఈ ధోరణికి మరింత ఆజ్యం పోస్తున్నాయి.

**పెయిడ్ ప్రమోషన్లు.. బూస్ట్ అవుతున్న బలం!**

చాలామంది ఆశావాహులు తమ బలాన్ని కృత్రిమంగా పెంచుకునేందుకు కూడా వెనుకాడటం లేదు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో 'పెయిడ్ అడ్వర్టైజ్‌మెంట్స్' ద్వారా తమ పోస్టులు నియోజకవర్గ ప్రజలందరికీ కనిపించేలా చేస్తున్నారు. గూగుల్ అనలిటిక్స్, అల్గారిథమ్స్ ఉపయోగించి ఏ వయస్సు వారికి ఏ పోస్ట్ కనిపించాలో ముందే నిర్ణయిస్తున్నారు. ఒక్కోసారి ఈ లైకులు, కామెంట్లు కూడా బాట్ ద్వారా కొనుగోలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తెరపై కనిపిస్తున్నంత సీన్ క్షేత్రస్థాయిలో ఉందా అంటే సమాధానం శూన్యం.

**తెరపై పులులు.. గడప దాటని గెలుపు!**

అయితే, ఈ డిజిటల్ హడావుడి అంతా నాణేనికి ఒక వైపు మాత్రమే. నియోజకవర్గాల్లోని వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. సామాన్య ప్రజల దూరం: స్మార్ట్‌ఫోన్ వాడే యువతకు ఈ ప్రచారం చేరువవుతున్నా, మారుమూల గ్రామాల్లోని వృద్ధులు, కూలీలు, సామాన్య ఓటర్లకు ఈ 'రీల్స్' రాజకీయం అర్థం కావడం లేదు. సోషల్ మీడియాలో ఒక వర్గం నాయకుడికి భజన చేస్తుంటే, అదే పార్టీలోని మరో వర్గం అదే వేదికపై కౌంటర్లు ఇస్తూ రచ్చకెక్కుతున్నారు. ఇది పార్టీ ప్రతిష్టను దిగజార్చుతోంది. కేవలం సోషల్ మీడియాలో ఫాలోయింగ్ ఉందని టికెట్ ఇస్తే, పోలింగ్ బూత్ వద్ద అసలు ఓటర్లను మేనేజ్ చేయడంలో ఇబ్బందులు ఎదురవుతాయని పార్టీల అంతర్గత సర్వేలు చెబుతున్నాయి.

**తెరపై మెరుపులు ఓట్లుగా మారుతాయా?**

రాజకీయాల్లో మార్పు సహజం. సాంకేతికతను వాడుకోవడం తప్పు కాదు. కానీ, ప్రజాక్షేత్రంలో పట్టు లేకుండా కేవలం నెట్టింట్లో నెట్టుకొస్తామనుకోవడం ఆత్మవంచనే అవుతుంది. ప్రజల కష్టాల్లో పాలుపంచుకోకుండా, వారి సమస్యలపై పోరాడకుండా.. కేవలం ఫిల్టర్లు వేసిన ఫొటోలతో ఓట్లు రాల్చుకోవాలనుకోవడం కల్ల. ఖిలైకులఖి వెల్లువ.. ఖిఓట్లఖి వర్షంగా మారాలంటే నేతలు సోషల్ మీడియా వాల్ నుంచి దిగి.. నియోజకవర్గ గడప తొక్కాల్సిందే. అప్పుడే ఆశావాహుల ఆశలు ఫలిస్తాయి. లేదంటే ఈ ప్రచారం అంతా కేవలం ఒక 'డిజిటల్ బబుల్' లాగే మిగిలిపోతుంది.




# మున్సిపాలిటీలలో ముందస్తుగా షురూ అయిన.. జోర్దార్ దావత్‌లు..

**చిచ్చు.. రిజర్వేషన్లలో నాకు అన్యాయం జరిగింది.. మనం గెలుపు లేకపోయిన పర్వాలేదు.. వాళ్లు మాత్రం గెలవకుండా చూడాలి..**

వార్డు సభ్యులుగా పోటీ చేయదల్చుకున్న వారికి వారి సొంత వార్డులో అవకాశం లేకపోవడంతో పక్క వార్డులపై నజర్ వేసారు. ఆ వార్డులలో ఉన్న కులపెద్దలను కాలనీ పెద్దలను మచ్చిక చేసుకుంటున్నారు. ఈ నియోజకవర్గంలో శాసనసభ్యుడు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కావడంతో ఆయన ఈ రెండు మున్సిపాలిటీలను కైవసం చేసుకోవాలని ఎత్తులు వేస్తుండగా అధికార కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రేపటి భవిష్యత్తు కోసం అధికార పార్టీ ప్రతిష్ట కోసం రెండు మున్సిపాలిటీలపై ప్రత్యేక శైలిలో రాజకీయంగా పావులు కదుపుతూ ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ గెలుపు గుర్రాలను ఒకతాటిపైకి తీసుకువచ్చే పనిలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా, భారతీయ జనతా పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, ఆశావాహులు ముందుకు ఉరకలేక, వెనుకకు అడుగులు వేయలేక ఆ పార్టీ ఇద్దరు పార్లమెంట్ సభ్యుల ఆశీస్సుల కోసం గాలిలో దీపంలా ఊగిసలాడుతున్నారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో పలు వార్డులలో బిజెపికి సత్తా ఉన్నప్పటికి ఎవరికి భీఫాం వస్తుందా..? ఎవరికి రాదో.. మీమాంసలో ఊగిసలాడుతున్నారు. రెండు రోజులు ముందుకు పోతేకానీ స్పష్టమైన అవకాశాలు వచ్చే అన్నాయి. అధినేతల పరిస్థితులు ఈ విధంగా ముందుకు సాగుతుంటే వార్డు సభ్యులుగా పోటీచేసే వారు వార్డులలో పెద్ద మనుషులను, చోటమోట నాయకులను, కాలనీ పెద్దలను మచ్చిక చేసుకునేందుకు శనివారం రాత్రి నుండే జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలో జోర్దార్‌గా దావత్‌లు షురూ చేసారు. దీనితో పట్టణాలలో బ్రాండి షాపులు ఉదయం 10 గంటల నుండే కిటకిటలాడుతున్నాయి. జర ఓ రేంజీ నాయకులు బార్‌లలో సిట్టింగ్‌లు చేస్తున్నారు. ముఖ్యంగా బిఫాంలు చేతికి వచ్చేదాక పోటి చేసే అభ్యర్థులు ఆచితూచి ముందుకు అడుగులు వేస్తున్నారు. అందరు నాకంటే.. నాకే భిఫాం వస్తుందని అన్న ఆశీస్సులు ఉన్నాయని ఎవరికి వారే చెప్పుకుంటున్నారు. చివరికి ఎవరికి దక్కుతాయో.. ? ఎవరికి దక్కవో...? ఏ ఏ పార్టీ నుండి ఎంతమంది రెబల్ అభ్యర్థులుగా పోటీలలో ఉంటారో..? చెప్పలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. రెండు మున్సిపాలిటీలలో దావత్‌ల కంపటి అంటుకుంది. ఏ మేరకు పొగ సురుతుందో..? ఎన్నికల ప్రచార ఘట్టానికి ఎక్కడ రెండు రోజుల ముందు మంటలు లేస్తాయో.. వేచి చూడాల్సిందే. ఇది ఇలా ఉండగా.. చిచ్చు రిజర్వేషన్‌లలో కుట్రలు జరిగాయి.. నా వార్డులో నన్ను బలిబశువును చేసారు. పోటి చేయకుండా నాకు బ్రేకులు వేసారు. నాకు అన్యాయం జరిగింది. మనకు గెలుపు లేకపోయిన పర్వాలేదు. వాళ్లను మాత్రం గెలవకుండా మనం ఈరోజు నుండే చూడలి అని ఈమాటలు ఎక్కడపడితే అక్కడ వినిపిస్తున్నాయి. ఏదిఏమైనప్పటికి రెండు మున్సిపాలిటీలలో చైర్మన్‌గిరిపై ఆశలు పెట్టుకున్న ఆశావాహులు రెండు మున్సిపాలిటీలు ఎస్సి రిజర్వేషన్ కావడంతో వారి చెప్పుచేతుల్లో ఉండే చైర్మన్ అభ్యర్థుల కోసం పావులు కదుపుతున్నారు. ఎన్నిక అయ్యే వరకు వారి చెప్పు చేతుల్లో.. చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సింహాలు గింకరిస్తాయన్న విషయాన్ని ఎవ్వరు మర్చిపోకుడదు. అందుకే ఎవరి స్వేచ్ఛను హరించకూడదు. ఎవ్వరి అధికారానికి మనం బ్రేకులు కాకుడదు. అన్న నగ్నసత్యాన్ని గుర్తించుకోవాలి.

# రాములోరి గుట్టంతా భక్త జనసంద్రం

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు**
**ఘనంగా మాఘ అమావాస్య జాతర**
**స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేష్ బి గితే**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయిన మామిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయ ఆవరణలో మాఘ అమావాస్య జాతరను పురస్కరించుకోని రాములగుట్ట భక్త జనసంద్రమైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ జిల్లాలు, మండలాల నుండి సుమారు 70వేలకు పైగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోన్నారు. భక్తుల దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బారికెడ్లను ఏర్పాటు చేయడంతో క్యూలైన్‌లో వెళ్లి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే ఎడ్లబండ్లు, వాహనాలలో కుటుంబ సమేతంగా తరలివచ్చిన భక్తులు చెట్ల క్రింద సహపంక్తి భోజనాలు నిర్వహించి రోజంతా ఉత్సాహంగా గడిపారు. వచ్చిన భక్తజనవహినికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులను ఆలయ అధికారులు కల్పించడంతో జాతర విజయవంతంగా ముగిసింది.

**పోలీసుల పటిష్ట బందోబస్తు..**

వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తడంతో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి నేతృత్వంలో పటిష్ట బందోబస్తును నిర్వహించగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పర్యవేక్షించారు. యువకులు అధిక సంఖ్యలో రావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకొకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే అధిక సంఖ్యలో వాహనాలు రావడంతో జనవాహిని స్తంభించిపోకుండా విధులు నిర్వహించారు. చందుర్తి సీఐ వేంకటేశ్వర్లు, కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డితో పాటు, రుద్రంగి, చందుర్తి ఎస్ఐలు, ఎఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్స్, 57మంది పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు బలగాలతో బందోబస్తు నిర్వహించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూశారు.

**నిలిచిన వాహనాలు, భక్తుల అవస్థలు**

మామిడిపల్లి రామలయానికి ఎన్నడు లేని విధంగా భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో రోడ్లన్ని స్తంబించి పోయాయి. దీంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో సుమారు నాలుగు, ఐదు గంటల పాటు భక్తులు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయారు. ఎటు వెళ్లలేక నానా అవస్థలు పడడంతో పాటు భక్తులు తీవ్ర అసహనానికి గురయ్యారు. అధికారులు ఏమి చేస్తున్నారంటూ పలువురు మండిపడ్డారు.

**స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు..**

ప్రధాన ఆలయంలో వేకువజామునే స్వామివారికి పట్టు వస్త్రాలతో అర్చకులు అలంకరించారు. ఆలయానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాగా ఆలయ అధికారులు అర్చకులు తిరునహరి కృష్ణ, లక్ష్మణ్, రంగనాయకుల శ్రీనివాస్ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయంలో పూజలు చేయగా స్వామివారి ఆశీర్వచనంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. వేములవాడ బిజెపి నియోజకవర్గ ఇంచార్జీ చెన్నమనేని వికాస్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండలాధ్యక్షులు పాషా, మల్యాల దేవయ్య, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో స్వర్ణ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి కండువా కప్పి ప్రసాదం అందజేశారు. ఇక్కడ ఆలయ ఈవో రమాదేవి, సర్పంచ్ పన్నాల లకార్మెడ్డి, చందుర్తి సీఐ వేంకటేశ్వర్లు, మండల వైద్యాధికారి వేణుమాధవ్, సెస్ ఏఈ దివ్య, ఏఈవో శ్రావణ్, సూపరిండెంట్ వేంకటప్రసాద్, ఈఈ రాజయ్య, డీఈ మహిపాల్‌రెడ్డి, ఏఈ రామకిషన్‌రావు, ఇంచార్జీ శంకర్, జూనియర్ అసిస్టెంట్ దేవయ్య, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, తదితరులు పాల్గొన్నారు.

**రాముడి ఆశీస్సులతో ప్రజాపాలన..**

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌రాష్ట్రంలో రాముడి ఆశీస్సులతో ప్రజారాజ్యపాలన సాగిస్తామన్నారు. మామిడిపల్లిలో స్వామివారిని దర్శించుకున్న తర్వాత మాట్లాడారు. రాష్ట్రంలో సంపద పెంచి సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అందజేస్తున్నమన్నారు. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే విధంగా బలాన్ని ప్రసాదించాలని శ్రీరామచంద్రస్వామిని వేడుకోన్నట్లు తెలిపారు.

**నాగారం, ధర్మారం గ్రామాల్లో..**

మండలంలోని నాగారం కోదండరామస్వామి ఆలయం, ధర్మారంలోని శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయ ఆవరణలో మాఘ అమావాస్య జాతర ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఇక్కడ మాజీ జట్పీటీసీ శ్రీకుమార్, సర్పంచ్ అప్పాల నాగభూషణం, మిర్యాలకర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలిన గోదావరిఖని సీపీఐ శ్రేణులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సీపీఐ శతవసంతాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం నుంచి సీపీఐ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో నిర్వహించిన సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి కే. కనకరాజు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆర్జీ1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం మాట్లాడారు. భారతదేశ స్వాతంత్ర్యానికి ముందు 1925లో ఆవిర్భవించి, సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని మొదటగా డిమాండ్ చేసిన పార్టీ సీపీఐ అని వారు పేర్కొన్నారు. గత వందేళ్లుగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించిన ఘనత సీపీఐదేనని తెలిపారు. వందేళ్ల వేడుకల సందర్భంగా ఖమ్మంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు, ఈ సభకు 42 దేశాల నుంచి కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు హాజరవుతున్నట్లు నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ ప్రజా సంఘాల నాయకులు రంగు శ్రీను, సంకె అశోక్, మాదన మహేష్, గండి ప్రసాద్, బోగ సతీష్, సయ్యద్ సోహేల్, సిర్ర మల్లికార్జున్, తాళ్లపెల్లి మల్లయ్య, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, చెప్యాల భాస్కర్, బలుసు రవి, బండి మల్లేష్, ఏవీఎస్ ప్రకాశ్, దాసరి అనిల్, విజయలక్ష్మి, మడికొండ ఓదెమ్మ, మాటేటి శంకర్, ఎంఏ గౌస్, వై. లెనిన్, శనగరపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సాహితి పురస్కారం అందుకున్న రవీంద్ర చారి

ఓదెల, ప్రభాతవార్త:



కర్ణాటక తెలుగు రచయితల సమైక్య చైర్మన్ డాక్టర్ మల్యాద్రి బొగ్గవరపు ఆధ్వర్యంలో తెలుగు కన్నడ తమిళం మలయాళం హిందీ, ఇతర భారతీయ భాషల నుండి ప్రముఖ కవులు రచయితలను ఒకచోట చేర్చి భాష సామరస్యాన్ని సాంస్కృతిక ఐక్యతను ప్రోత్సహిస్తున్న విశిష్ట సాహితి ఉత్సవం లో భాగంగా జనవరి 18 ఆదివారం ఇండో ఏషియన్ అకాడమీ కళ్యాణ్ నగర్ బెంగళూరు లో జరుగిన కవి సమ్మేళనంలో ఓదెల మండల కేంద్రానికి చెందిన గవర్నర్ అవార్డు గ్రహీత బ్రాహ్మండ్లపల్లి రవీంద్రా చారి భగవంతుని స్వరూపం బాల్యం అనే కవితను చదివి వినిపించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్‌డి ఓ లో పనిచేస్తున్న జగదీశ్వర్ రావు చేతుల మీదుగా సంక్రాంతి సాహిత్య పురస్కారాలు 2026 అందుకున్నారు. కవి సమ్మేళనంలో 80 మంది కవులు పాల్గొని కవితలు వినిపించారు ఈకార్యక్రమంలో ఇండో ఏషియన్ అకాడమీ ప్రొఫెసర్ డాక్టర్ ఏకాంబరం, చంద్రశేఖర్ ఆజాద్, ఇతర రాష్ట్రాల నుండి కవులు కవయిత్రులు పాల్గొన్నారు.

## ఇద్దరికి వెలుగును ప్రసాదించిన నేత్రదాత భూమక్క

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో రామడుగు భూమక్క మరణించగా, నేత్రదానంపై కుటుంబ సభ్యులకు డాక్టర్ మేరుగు భీష్మాచారి అవగాహన కల్పించడంతో వారు ఒప్పుకోవడంతో, ఎల్‌విపి టెక్నీషియన్ రాజేంద్ర ప్రసాద్ సహకారంతో కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ బ్యాంక్ కు పంపించారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కూతురు అల్లుడు కనకలక్ష్మి శ్రీ, రవి, మనుమడు రాకేష్, మనుమరాలు అలేఖ్య లకు అలాగే సహకరించిన పైడిపల్లి రమేష్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమోళి , క్యాతం మల్లేశం క్యాతం వెంకటేశ్వర్లు మెరుగు సారంగం ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ వసతి

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ, వసతి కోసం జగిత్యాల ఎస్సీ స్టడీ సర్కిల్లో కేంద్ర, రాష్ట్ర ఉద్యోగాల కోసం 5 నెలల ఉచిత శిక్షణకు దరఖాస్తులు కోరుతున్నారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ యువత అప్లై చేయవచ్చు. శిక్షణతో పాటు వసతి, భోజనం, స్టడీ మెటీరియల్, పాకెట్ మనీ, నోట్ బుక్స్ ఉచితంగా అందిస్తారు. ఆన్లైన్ దరఖాస్తులకు వెబ్సైట్లో జనవరి 30 వరకు అవకాశం ఉందని డైరెక్టర్ జి. నరేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

## సమన్వయ కమిటీల నివేదికల ఆధారంగానే టికెట్లు

### -జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులకు, పార్టీ సర్వే-సమన్వయ కమిటీల నివేదికల ఆధారంగానే టికెట్ల కేటాయింపు జరుగుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ తెలిపారు. ఆదివారం గోదావరిఖని మార్కండేయ కాలనీలో జరిగిన రామగుండం బీ.ఆర్.ఎస్ ఎన్నికల సన్నాహక కమిటీ సమావేశంలో సర్వే, చేరికల సమన్వయ కమిటీల కోఆర్డినేటర్లు, బాధ్యులను ఆయన నియమించారు. సర్వే కమిటీ కోఆర్డినేటర్‌గా పర్లపల్లి రవి నారాయణదాసు మారుతిని, సభ్యులుగా మిర్యాల రాజిరెడ్డి, గోపు అయ్యులయ్య యాదవ్, మూల విజయరెడ్డి, నడిపెల్లి మురళీధరరావు, పీ.టీ. స్వామి, నడిపెల్లి అభిషేక్‌రావులను నియమించారు. చేరికల కమిటీ బాధ్యులుగా చిప్ప రాజేశం, నూనె కోమురయ్య, అయ్యలి శ్రీనివాస్, జిమ్మి బాబులను నియమించారు. ఈ కమిటీలు కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో సర్వే నిర్వహించి, ఆయా డివిజన్లలో గెలుపు అవకాశాలున్న అభ్యర్థులపై నివేదికను పార్టీ అధిష్ఠానానికి పంపిస్తాయని, దాని ప్రకారమే టికెట్లు కేటాయిస్తామని కోరుకంటి చందర్ స్పష్టం చేశారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల రద్దీ

ఓదెల, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది జాతర దినం ఆదివారం కావడం వలన అలాగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో పలు రాష్ట్రాల నుండే కాక వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయం పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా భక్తుల రద్దీ ఎక్కువ ఉంది ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లన్న ఆని భక్తులు అంటారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేసినాను




## జగిత్యాల శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

### -ఇద్దరు యువకుల దుర్మరణం

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పెరకపల్లి శివారులో రోడ్డు మలుపు వద్ద శనివారం అర్ధరాత్రి సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మరణించగా, కారు నడుపుతున్న మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి సంక్రాంతి సెలవుల తర్వాత స్నేహితులతో కలిసి పోరండ్ల గ్రామం నుండి జగిత్యాలకు తిరిగి వస్తుండగా, డ్రైవర్ సృజన్ కుమార్ అతివేగంతో కారు నడపడంతో అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని, అనంతరం డివైడర్‌ను ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న పెరకపల్లి గ్రామానికి చెందిన అర్రం సాయి తేజ 21, ధరూర్ గ్రామానికి చెందిన చిలివేరి నవనీత్ కుమార్ 20, చీటి సృజన్ తీవ్ర గాయాలవడంతో ప్రమాద తీవ్రత కారణంగా సాయి తేజ, నవనీత్ అక్కడికక్కడే మృతిచెందారు కారు నడిపిన డ్రైవర్ చీటి సృజన్ కుమార్ కి తీవ్ర గాయాలు కావడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతానికి అతని పరిస్థితి విషమంగానే ఉందని డాక్టర్లు తెలిపారు. మృతుడు అర్రం సాయి తేజ తండ్రి అర్రం గోపాల్ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి సరఫరా చేస్తున్న యువకుల అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని గంజాయిని సరఫరా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం రాగ కోరుట్ల పట్టణం లోని కల్లూరు రోడ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగ 4గురు వ్యక్తులను 2 బైక్ లపై గంజాయిని సరఫరా చేస్తుండగా వారిని పట్టుకొని వారి వద్ద నుండి 100 గ్రాముల గంజాయిని స్వాధీన పరుచుకున్నారు. పట్టణంలోని కాల్వగడ్డ ప్రాంతానికి చెందిన పసుపుల మణి సాయి, అంబేద్కర్ నగర్ కు చెందిన కండ్లె రోహిత్, మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన బుయ్య దీపక్, వనతడుపుల మనోహర్ లు ఒక గుర్తు తెలియని (పరారి లో ఉన్న) వ్యక్తి వద్దనుండి 100గ్రాముల గంజాయిని తీసుకొని వచ్చి అట్టి గంజాయిని రెండు బైక్ ల యందు పెట్టుకొని కోరుట్ల మండల, పట్టణ ప్రజలకు అమ్మడానికి వెళ్తున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు వారిని కోరుట్ల లోని కల్లూర్ రోడ్ వద్ద వారిని ఎస్సై ఎం. చిరంజీవి, సిబ్బంది వారిని ఆపి అదుపులోకి తీసుకొని వారి నుండి 100గ్రాముల గంజాయిని, రెండు బైక్ లను, 3 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయనైనది. గంజాయిని అమ్మిన, త్రాగిన, సరఫరా చేసిన వారిపై చట్టరీత్య తగు చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని, హిస్టరీ షీట్ లు తెరిచి పిడి ఆక్ట్ లు నమోదు చేస్తామని తెలిపారు యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ఇప్పటికే చాలా కేసులు నమోదు చేశామని తెలిపారు.

## గుండెపోటుతో జర్నలిస్టు మృతి

### -ప్రజాప్రతినిధులు అధికారులు సంతాపం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గంగారం గ్రామపంచాయతీ ఉషన్నపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు బాలే శివప్రసాద్ సూర్య విలేకరి గుండెపోటుతో మృతి చెందాడు శనివారం మండల కేంద్రం లో అస్తవ్యస్తకు గురికావడంతో స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు అనంతరం కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్స చేస్తుండగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు శివప్రసాద్ మృతి వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జర్నలిస్టులు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు శ భౌతిక యాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు

## మేడారం భక్తులకు సౌకర్యంగా రవాణా వ్యవస్థ

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మేడారం సందర్శించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సౌకర్యవంతంగా రవాణా వ్యవస్థను పటిష్టం చేసినట్లు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం మేడారంలో మీడియా సమావేశంలో మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ, ఉత్తర తెలంగాణ తోపాటు ఇతర రాష్ట్రాల ను కలుపుకొని నాలుగు వేలకు పైగా బస్ సర్వీసులను మేడారం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# భగీరథ పైపుల నిర్వాకం రెండు నెలలుగా వృథా అవుతున్న నీరు,

## నిలిచిపోయిన ఇల్లు నిర్మాణం

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక మిషన్ భగీరథ పథకం అమలులో అధికారుల నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. గ్రామానికి చెందిన పెడిమల్ల గంగాధర్ తన సొంత భూమిలో ఇల్లు నిర్మించుకునే ఉద్దేశంతో పిల్లర్ల కోసం గుంతలు తవ్వించగా, అనూహ్యంగా భగీరథ నీటి పైపులు వెలుగులోకి వచ్చాయి. ఈ విషయాన్ని గంగాధర్ వెంటనే భగీరథ అధికారులకు తెలిపారు. వారు సంఘటన స్థలానికి చేరుకొని భూమి పక్కవైపుగా కొత్తగా పైపులు వేస్తామని హామీ ఇచ్చారు. పైపులను తొలగించే క్రమంలో ఉన్న పైపులు పగిలిపోవడం జరిగిందని



బాధితుడు చెబుతున్నాడు. అధికారులు పై అధికారులకు సమాచారం ఇస్తామని, త్వరలోనే పనులు పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటికే రెండు నెలలు గడిచినా ఎలాంటి పురోగతి లేదు. పగిలిన పైపుల ద్వారా ప్రతిరోజూ తాగునీరు వృథాగా పోతున్నా, అధికారులు స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఒకవైపు రాష్ట్రం తాగునీటి కొరతపై కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే, మరోవైపు నిర్లక్ష్యంతో విలువైన నీరు నేలపాలవుతోంది. ఇది కేవలం ఒక వ్యక్తి సమస్య మాత్రమే కాదు ప్రభుత్వ ధనానికి, ప్రజల నీటికి జరుగుతున్న నష్టం. గంగాధర్ మాట్లాడుతూ, "గతంలో అధికారులు నా అనుమతి లేకుండా నా భూమిలో భగీరథ పైపులు వేశారు. ఇప్పుడు అదే నా ఇల్లు కట్టుకోలేని పరిస్థితికి కారణమైంది. ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత భగీరథ, ఇరిగేషన్ అధికారులను కోరేది ఏమిటంటే పగిలిన పైపులను వెంటనే మరమ్మతు చేసి పైపులను తొలగించి ప్రత్యామ్నాయ మార్గంలో వేసి, నీటి వృథాను ఆపి ప్రభుత్వ నష్టాన్ని నివారించి, ప్రజల ఇబ్బందులను తొలగించాలని అటుగా వెళుతున్న రైతులు, ప్రజలు సంబంధిత భగీరథ, ఇరిగేషన్ అధికారులను ప్రజలు కోరుతున్నారు

# ముస్తాక్ హైమ్మద్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేత కింగ్స్ 11

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని కొండాపూర్ గ్రామంలో యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ముస్తాక్ హైమ్మద్ స్మారకార్థంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో ప్రతిభావంతమైన ఆటతో ప్రేక్షకులను ఆకట్టుకున్న కింగ్స్ 11 జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో కింగ్స్ 11జట్టు అద్భుతమైన ఆటతీరుతో ప్రత్యర్థి జట్టును ఓడించి కప్‌ను సొంతం చేసుకుంది. టోర్నమెంట్ మొత్తం ఉత్కంఠభరితంగా సాగగా, ఆటగాళ్ల క్రమశిక్షణ,



జట్టు ఐక్యత, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ముస్తాక్ హైమ్మద్ స్మారకార్థం నిర్వహించిన ఈ టోర్నమెంట్ కు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టోర్నీ యువతకు ప్రేరణగా నిలిచిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలు కొండాపూర్ లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంజన శ్రీనివాస్, ఉప సర్పంచ్ అనుమల్ల లక్ష్మీ, మేడిపల్లి మాజీ ఎంపీటీసీ అంకం సాగర్, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్, రాజ్, సత్తయ్య, వీపీఓ నరేష్, సుధవేణి శేఖర్ గౌడ్, క్రీడాభిమానులు, కొండాపూర్ గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# మద్యానికి, గంజాయికి యువత దూరంగా ఉండాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని కట్లకుంటలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కట్లకుంట సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిసానమోర్చా నాయకులు ఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ యువత మద్యానికి, గంజాయికి దూరంగా ఉండాలన్నారు. యువత క్రీడల్లో రాణించి, ఉద్యోగ అవకాశాలను



అందిపుచుకోవాలన్నారు. టోర్నమెంట్ విజేత హరీశ్ టీమ్, రన్నర్ పవన్ టీమ్ లకు బహుమతులతో పాటు నగదు ను అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జీఎస్. రెడ్డి, ఎలిగేటి అంజయ్య, కట్కం రవి, కాటిపెల్లి రమేష్ రెడ్డి, పసుల రాజేష్, కట్లకుంట యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# భక్తి, సేవ సమర్పణకు ప్రతీకగా అన్నపూర్ణ అమావాస్య

## అన్నప్రసాద వితరణ సేవ

కోరుట్ల, ప్రభాతవార్త :



సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్న పూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ కార్యక్రమం కోరుట్ల పట్టణంలోని ప్రధాన రహదారి సమీపంలో గల శ్రీ హనుమాన్ దేవాలయ ప్రాంగ ణంలో ఆదివారం భక్తుల ఆశీస్సులతో, దాతల సహకారంతో అత్యంత ఘనంగా, విజయ వంతంగా నిర్వహించబడింది. సుమారు 1200 మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదానం యొక్క మహత్తును చాటేలా ఈ సేవా కార్యక్రమం ప్రశాంతమైన వాతావర ణంలో భక్తి, శ్రద్ధలతో నిర్వహించబ డింది. కార్యక్రమానికి ముందు స్థానిక శ్రీ హనుమాన్ దేవాలయంలో దేవాలయ అర్చకులు ఉద్దండి శ్యాంసుందర్ వైదిక నిర్వహణలో గోపూజ, అన్నపూర్ణ మాత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ మాత ఆశీస్సులతో అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి ప్రతినిధులు మాట్లాడుతూ అన్నదానంఅన్నింటి లోకెల్లా ఉత్తమ దానం అని, ఈ సేవా కార్యక్రమాన్ని భవిష్యత్తులో కూడా నిరంతరంగా ప్రతి అమావాస్య రోజున పట్టణంలోని ఏదో ఒక ప్రదేశంలో కొనసాగిస్తామని తెలిపారు. ఈ పవిత్ర సేవా కార్యక్రమానికి సహకరించిన దాతలు, స్వచ్ఛంద సేవకులు, ఆలయ అర్చకులు, నిర్వాహకులందరికీ సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, కోశాధికారి మంచాల రమేష్, కమిటీ సభ్యులు, కంఠం సదాశివ్, మంచాల రాజలింగం, కట్కం రంజిత్ , దొంతుల రమేష్, బొజ్జెట్టి కిషన్, ఎలిమి బుచ్చన్న, గాండ్ల ఆంజనేయులు, వనపర్తి లింగయ్య, ఆడెపు నరేష్, ఆడువల ప్రభాకర్,ఎం ఎస్ మూర్తి, దొంతుల రమణయ్య, బెజుగం వెంకటేష్, స్వచ్ఛంద సేవకులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.




# యన్టీఆర్‌కు భారతరత్న బిరుదు ప్రకటించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



నందమూరి తారకరామారావు ఎన్టీఆర్ కు భారతరత్న బిరుదు ప్రకటించాలని కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్, ఎన్టీఆర్ జిల్లా అభిమాన సంఘ అధ్యక్షులు మానుక ప్రవీణ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్టీ రామారావు తెలుగు చలన చరిత్రలో, రాజకీయ రంగంలో ఒక చరిత్ర సృష్టించి ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న వ్యక్తి అన్నారు. కేవలం పార్టీ స్థాపించి కేవలం 9 నెలల వ్యవధిలోని అధికారం చేపట్టి ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న ఘనత ఎన్టీఆర్కి దక్కిందని, చలనచిత్ర పరిశ్రమలలో ఎన్నో పాత్రలకు జీవం పోసి రాముడు, శ్రీకృష్ణుడు, రావణ పాత్రలు పోషించి ఇటు రాజకీయ రంగంలోనూ అలాగే రెండు రూపాయలకి కిలో బియ్యం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు,జనత వస్త్రాలు, పక్కా గృహ నిర్మాణ పథకం,మండలిక వ్యవస్థ, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రైతులకు స్లాబు పై కరెంటు, బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్స్ ఇలా ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి తెలుగు ప్రజలలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పోడేటి రమేష్ గౌడ్, రహీం, ఎండి రఫీ యుద్దీన్, కొక్కుల మహదేవ్, ఎనుగందుల శ్రీనివాస్, పాతర్ల విజయ్ కుమార్, బాదం మోహన్, ఎల్ అంజయ్య, రమేష్, తెలుగు మహిళా నాయకురాలు, మైనార్టీ నాయకురాలు రజియా బేగం, మిత్రా కౌసర్, సాజిదా పర్వీన్, రాణి, కమల, రుచిత, తెలుగు యువత నాయకులు నదీమ్, సుల్తాన్, సిద్ధార్థ, భాను తదితరులు పాల్గొన్నారు.

# ఛలో పార్లమెంట్ ను విజయవంతం చేయండి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



విద్యాహక్కు చట్టం అమలు తేదీకి ముందు నియా మకమైన ఉపాధ్యా యు లందరికీ టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని పార్లమెంట్ సమావేశాల్లో టెట్ పై చట్ట సవరణ చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జట్టు గజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో జరిగిన జగిత్యాల జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరి 5 వ తేదీన ఆల్ ఇండియా ఉపాధ్యాయ సంయుక్త ఉద్యమ కార్యాచరణ సమితి (ఏ.ఐ.జాక్టో) తలపెట్టిన చలో పార్లమెంట్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టెట్ పై సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కోరారు. జాతీయ ఉపాధ్యాయ శిక్షణ సంస్థ నిర్లక్ష్య ధోరణితో ఈ తీర్పు వచ్చిందని, దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 51 ఫిట్మెంట్ తో పి.ఆర్సీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు హైకోర్టు తీర్పు మేరకు, కేంద్ర ఉత్తర్వులకు అనుగుణంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సిపిఎస్ రద్దు చేయాలన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు 90 జీ.పి.ఎఫ్ ఏరియర్స్ 30 వాయిదాలలో చెల్లించే విధానం సరికాదన్నారు. జీ.పి.ఎఫ్ వడ్డీరేటు నిర్ణయించి పెండింగ్ లో ఉన్న జీ.పి.ఎఫ్ బకాయిలు విడుదల చేయాలన్నారు. సర్వీస్ రూల్స్ రూపొందించి వేసవి సెలవుల్లో బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలని, హెల్త్ కార్డ్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయులకు నివాళులు అర్పించారు. అనంతరం సూ ర్యాపేట జిల్లా రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయులకు నివాళు లర్పించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, పాలెపు శివరామకృష్ణ, మచ్చ శంకర్, సీర్గంచ రవీందర్, మేకల ప్రవీణ్, బండి శ్రీనివాస్, తిరుపతి చారి, అఖిల్ అహ్మద్, సాయి కుమార్, రత్నం, సురేష్ రమేష్, మహేష్, కృష్ణ, గంగాధర్, రాజశేఖర్, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# న్యాయవాదుల స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్

గోదావరిఖని, ప్రభాతవార్త:





రాబోయే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ గోదావరిఖని ఆధ్వర్యంలో న్యాయవాదుల కోసం స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌ను శనివారం స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ మ్యాచ్‌కు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకట్ సచిన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయవృత్తిలోని ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా క్రీడలు పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి స్నేహపూర్వక క్రీడా కార్యక్రమాలు ఐక్యతను, పరస్పర అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. మ్యాచ్‌లో టాస్ గెలిచిన రంగు శ్రీనివాస్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 177 పరుగులు సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన మహమ్మద్ ఉమర్ జట్టు ఉత్కంఠభరితంగా ఆడుతూ 178 పరుగులు చేసి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన నుచ్చు శ్రీనివాస్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేశారు. క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి ఎరుకుల ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి తొటం సతీష్, జనరల్ సెక్రెటరీ సిరిగ సంజయ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు చందాల శైలజ, పెట్టం శ్రీనివాస్, కిషన్ రావు, శీతకారి చంద్రశేఖర్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అలాగే బ్లూ స్టార్ క్రికెట్ అసోసియేషన్ సీనియర్ క్రీడాకారుడు కిరణ్, మ్యాచ్ అంపైర్లుగా శేఖర్, శ్రీనాథ్ సహా పలువురు న్యాయవాదులు, క్రీడాకారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ స్నేహపూర్వక మ్యాచ్ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముందస్తు ఉత్సాహాన్ని నింపుతూ క్రీడాభిమానులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:







జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ఆదేశాల మేరకు, జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు ఆదివారం (6వ రోజు) నాడు డ్రంక్ అండ్ డ్రైవ్ జీరో - టాలరెన్స్ డే పై అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు, సంబంధిత పోలీస్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, ప్రాణనష్టం, కుటుంబాలపై పడే దుష్పరిణామాల గురించి వాహనదారులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. మద్యం మత్తులో వాహనం నడపడం కేవలం చట్ట విరుద్ధమే కాకుండా, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదమని స్పష్టంగా తెలియజేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తున్నామని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. ఈ సందర్భంగా బ్రెత్ అనలైజర్లతో వాహనదారులను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఒక క్షణం మద్యం మత్తులో చేసిన నిర్లక్ష్యం జీవితాంతం పశ్చాత్తాపానికి దారితీస్తుంది అని రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం ప్రమాదాలకు మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రధాన కారణంగా మారుతోంది అని ప్రజలు స్వచ్ఛందంగా బాధ్యతాయుతంగా ప్రవర్తించి, మద్యం సేవించినప్పుడు వాహనాలు నడపకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలి అని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ చేపడుతున్న అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ లక్ష్యం ప్రమాదాలను తగ్గించి, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడమేనని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెరుగుతోందని, రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి బాధ్యతాయుత ప్రవర్తనే రోడ్డు ప్రమాదాల నివారణకు మార్గమని తెలియజేశారు.

# మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు నివాళులర్పించిన మాజీమంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా, మాజీ మంత్రివర్యులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తెలంగాణ తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ నందమూరి తారకరామారావు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ జి. రాజేశం గౌడ్ గారు మాట్లాడుతూ, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు తనపై ఉంచిన విశ్వాసంతో 1985 సంవత్సరంలో న్యాయశాఖ మరియు గృహ నిర్మాణ శాఖల మంత్రిగా బాధ్యతలు అప్పగించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. 1985 నుండి 1990 కాలంలో నందమూరి తారకరామారావు గారి దూరదృష్టి, ప్రజాహిత పరమైన ఆలోచనలు మరియు స్పష్టమైన మార్గనిర్దేశంతో న్యాయవ్యవస్థలో మరియు గృహ నిర్మాణ రంగంలో కీలకమైన సంస్కరణలు అమలులోకి వచ్చాయని తెలిపారు. న్యాయవ్యవస్థలో భాగంగా, మహిళలకు ఆస్తిలో హక్కును బలపరిచే చర్యలు, న్యాయస్థానాల సంఖ్యను పెంపు చేయడం ద్వారా న్యాయసేవలు ప్రజలకు మరింత చేరువ చేయడం, అలాగే పేద ప్రజలకు ప్రభుత్వ వ్యయంతో ఉచిత న్యాయ సహాయం అందించే విధంగా అడ్వకేట్లను కేటాయించడం వంటి సంస్కరణలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయాలు సామాన్య ప్రజలకు న్యాయం త్వరగా, సులభంగా అందేలా చేసిన చారిత్రాత్మక అడుగులుగా నిలిచాయని అన్నారు. 985 నుండి 1990 వరకు కాలంలో రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి దిశగా తీసుకున్న అనేక కీలక నిర్ణయాలలో నందమూరి తారకరామారావు సూచనలు, సలహాలు, మార్గనిర్దేశం తనకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలిచాయని శ్రీ జి. రాజేశం గౌడ్ తెలిపారు. అలాగే, తాను ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా కూడా సేవలందించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు నందమూరి తారకరామారావు ప్రోత్సాహం మరియు సహకారం ఎంతో విలువైనదిగా నిలిచిందని పేర్కొన్నారు. నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలు, ప్రజాపాలనకు చేసిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని జి. రాజేశం గౌడ్ తెలిపారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా కోరుకంటి రాము

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడ విశ్వబ్రాహ్మసంఘం అధ్యక్షుడిగా కోరుకంటి రామున్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా తునికి సదాచారి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవగా, వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# కాట్నపల్లిలో వాలీబాల్ పోటీలు ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త:



మండలంలోని కాట్నపల్లి గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా వాలీబాల్ పోటీలను గ్రామ సర్పంచి గన్ను శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా దృఢంగా ఉంచడంతో పాటు మానసిక ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడల వల్ల ఓటమి గెలుపులతో సంబంధం లేకుండా క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని, పోటీల్లో పాల్గొంటున్న అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలుపుతూ నిర్వాహకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కోనేరుపల్లె, సాంబయ్యపల్లె సర్పంచులు కాసు వేణుగోపాల్ రాజు, మాచర్ల రమాదేవి జగన్ కాట్నపల్లి ఉప సర్పంచ్ గన్ను నరేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మప్ప శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గాజంగి రాములు, కట్కెకోల లక్ష్మణ్, రామగిరి శ్రీనివాస్, గన్ను నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు దుర్గం శేఖర్ లింగంపల్లి శంకర్, బండారి దేవేందర్, కట్కెకోల కార్తీక్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి రథ యాత్ర విజయవంతం చేయాలి

-బిసి, ఎస్సీ,ఎస్టీ జె ఏ సి నాయకులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



బహుజన రాజ్యం స్థాపించే దిశగా రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్రను విజయవంతం చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ జె ఏ సి నాయకులు కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద మాభూమి రథయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20వ తేదీ మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలోకి బస్టాండ్ ప్రాంతంలో లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి బీసీ ఎస్సీ ఎస్టీ చైర్మన్ విశారదన్ మహారాజ్ విచ్చేస్తున్నారని నాయకులు, మేధావులు, విద్యావంతులు, సామాజిక వ్యక్తులు పార్టీలకతీతంగా పాల్గొని కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీనివాస చారి, బాలే అశోక్, శాతల్ల లక్ష్మణ్, ఎనగందుల తిరుపతి, జేరిపోతుల కొమరయ్య, ఎనగందుల రమేష్, చెవులమద్ది మల్లేష్, తడగొండ విజయ్, గంగాధర మధుసూదన్, దావుల రాకేష్, కళ్లేపెల్లి తిరుపతి, జేరిపోతుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆశావాహుల్లో నిరాశ తెచ్చిన రిజర్వేషన్లు

చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త

మున్సిపల్ పీఠాన్ని అధిరోహించాలన్న ఆశావాహుల ఆశలపై రిజర్వేషన్లు నీళ్లు చల్లింది. రొటేషన్ పద్ధతిలో భాగంగా మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని ఈసారి జనరల్ మహిళకు కేటాయించారు. దీంతో చైర్మన్ పీఠాన్ని అధిరోహించాలనుకున్న ఆశావాహులు నిరశపడ్డారు. ఇప్పుడు తమ తమ అర్ధాంగులను పీఠంపై కూర్చో పెట్టాలన్న ఆలోచనలతో పావులు కదుపుతున్నారు. మున్సిపాలిటీలోని 12 వార్డులకు గాను ఆరు వార్డులను మహిళలకు రిజర్వేషన్ చేశారు. రెండవ వార్డ్ బీసీ మహిళ, మూడవ వార్డు ఎస్సీ మహిళ, 5, 7, 11 లతో పాటు 12 వ వార్డు లను జనరల్ మహిళకు కేటా యించారు. ఈ ఆరు స్థానాలలో గెలిచిన అభ్యర్థులే మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకోబడతారు. కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ పదవి కోసం నాయకులలో పోటీ తీవ్రంగా ఉన్నది. ఏం ఎల్ ఏ , అధిష్టానం ఆశీస్సులు తమకే ఉన్నాయని పలువురు నాయకులు చెప్పుకుంటున్నారు. కౌన్సిలర్లుగా




వివిధ వార్డుల్లో పోటీ చేయడానికి వార్డులలోని కాంగ్రెస్ , బి ఆర్ స్, బిజెపి ముఖ్య నాయకులు ఇప్పటికే వార్డులలో ప్రచారం చేసుకుంటున్నారు. తమకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరుతున్నారు. ఎవరికి వారే తమకే కౌన్సిలర్ గా అవకాశం ఇస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారు. అందుకోసం తమ యొక్క సకల శక్తి యుక్తులను ధారపోస్తూ పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంలో తలమునకలై ఉన్నారు.

## జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు నల్గొండ జిల్లా క్రీడాకారులు

చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త




వికారాబాద్ జిల్లా తాండూరులో సెయింట్ మార్క్స్ పాఠశాలలో తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఐదవ జాతీయస్థాయి సౌత్ జోన్ షూటింగ్ బాల్ సెలక్షన్ లో నల్గొండ జిల్లా కు చెందిన నలుగురు క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులలో సీనియర్ విభాగంలో మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన గంగపురం రాము, పట్టణానికి చెందిన ఎలుగు చంద్రశేఖర్, జూనియర్ విభాగంలో నార్కట్పల్లి కి చెందిన ఎస్.కె నాగూర్ వల్లి, సబ్ జూనియర్ విభాగంలో పట్టణానికి చెందిన గాదగగోని నాగరాజు షూటింగ్ బాల్ క్రీడలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో జరగబోయే జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో వీరు పాల్గొననున్నారు. ఎంపికైన క్రీడాకారులను తాండూర్ డీఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగళంపల్లి శ్రీనివాసులు, కార్యదర్శి ఐలయ్య, వికారాబాద్ షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాము, సెక్రటరీ ఎం రాములు పాల్గొన్నారు.

## డిండిని నాగర్ కర్నూల్ జిల్లాలో కలపాలి

### కార్యాచరణ పోరాటానికి సిద్ధం

**డిండి, జనవరి 18, ప్రభాతవార్త.** డిండి మండలాన్ని నాగర్ కర్నూలు జిల్లాలో కలపాలంటే పలువురు అభిప్రాయపడ్డారు. ఈమేరకు డిండి మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ నల్లగంతుల రవి అధ్యక్షతన జిల్లాల పునర్వ్యవస్థీకరణలో డిండి భవిష్యత్తు అనే అంశంపై స్థానిక ఈ.జె ఫంక్షన్ హాలులో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో భాగంగా గ్రామపెద్దలు కులమతాలకు, పార్టీలకతీతంగా విచ్చేసి వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలు అందరూ కలిసి ఒక జే.ఏ.సి ని ఏర్పాటు చేసుకుని తద్వారా కార్యచరణ అనేది ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. డిండి గ్రామానికి 100 కిలోమీటర్ల దూరం ఉన్న నల్గొండ జిల్లా నుండి దగ్గర్లో ఉండే నాగర్ కర్నూల్ జిల్లాలో విలీనం



అయ్యేందుకు అందరం ఏకతాటిపై నిలవాలని నిర్ణయించుకున్నారు. దీనికోసం ఉద్యమం సైతం చేయడానికి గ్రామ ప్రజలు సిద్ధంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిండి సర్పంచ్ నల్లగంతుల రవి, ఉపసర్పంచ్ కౌసర్ రషీద్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త



మున్సిపాలిటీలోని రెండవ వార్డుకు చెందిన కళ్లెం రామలింగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బిఆర్ఎస్ నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య 5000 రూపాయలు, మాజీ జడ్పీటీసీ చేపూరి రవీందర్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆగు అశోక్ యాదవ్, రావుల వెంకన్న, బొల్లగి సైదులు, ఎండి గౌస్, ఖమ్మంపాటి సతీష్, ఆగు తరుణ్ తదితరులున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలిపించాలి

చిట్యాల, జనవరి 18, ప్రభాతవార్త



రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు ఐదో వార్డులో ఇంటింటికి ప్రచారం చేపట్టారు. బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు మోసపోతూనే ఉన్నారని, కేంద్రం మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నిధులను దారిమల్లిస్తుందని విమర్శించారు. ఈదుదుల మల్లేష్, గుండాల నరేష్ గౌడ్, మాస శ్రీనివాస్, కంబాలపల్లి సతీష్, పల్లె వెంకన్న గౌడ్, కూరెళ్ళ శ్రీనివాస్, జయరపు రామకృష్ణ, నీలం మధు, నరేష్, పాల రవి వర్మ, బెల్లి నరేష్, కన్నబోయిన మురళి తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

నార్కెట్పల్లి,జనవరి 18 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ భువనగిరి పార్లమెంటు కార్యదర్శి లింగాల యాదయ్య, మాజీ పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చింత లక్ష్మణ్, స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చింతరాజు, జిల్లా నాయకులు చెన్నారపు సత్తయ్య,బొబ్బలి మల్లేష్ తదితరులు ఉన్నారు.

# మెట్‌పల్లి వార్త

## పేదలను ఆదుకున్న మహోన్నతుడు ఎన్టీఆర్

### ఎన్టిఆర్ వర్ధంతి సందర్బంగా పండ్లు పంపిణీ. టిడిపి నియోజకవర్గ ఇంచార్జి మానుక ప్రవీణ్.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** పేదలను ఆదుకున్న మహోన్నతుడు ఎన్టీ రామారావు అని,ఆయనకు భారతరత్న బిరుదు ప్రకటించి,గౌరవించాలని తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి మానుక ప్రవీణ్ పేర్కొన్నారు.తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మెట్పల్లి,మల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ,ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి లో టిడిపి ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.అలాగే కోరుట్లలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి రఫీయోద్దీన్,పట్టణ ఉపాధ్యక్షుడు కద్దం మహాదేవ్,ఎలుగందుల శ్రీనివాస్,మెట్ పల్లి మండల నాయకులు పోరేటి రమేష్ గౌడ్, అబ్దుల్ రహీం,చందు, నరహరి,బాబురావు,మైనార్టీ నాయకురాల్లు రజియా బేగం,మిశ్రా కౌసర్,సాదిదా పర్వీన్, సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతుల పంపిణి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలో గెలుపొందిన విజేతలకు శనివారం రాత్రి సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్ బహుమతులు అందజేశారు. గెలుపొందిన టీమ్ లు..విన్నర్ రెడ్డీస్ బి టీమ్,రన్నర్ రెడ్డీస్ ఏ టీమ్ లకు కప్పులు అందచేసి, శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా యువకులను ఉద్దేశించి సర్పంచ్ జగన్ గౌడ్ మాట్లాడుతూ..యువకులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని,మత్తు పదార్థాలకు,మహమ్మారీ గంజాయి లాంటి వాటికి అలవాటు పడకుండా ఉండాలని,గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దబ్బ రమేష్,కొట్టాల శ్రీను,పిడుగు మోహన్,అన్నారపు హనుమండ్లు,బోల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## ఆలయ అభివృద్ధికి కృషి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

ఎంతో ప్రాచుర్యం పొందిన ఈ ప్రాంత ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేయనున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట శ్రీ అంజనేయ స్వామి జాతర మహోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పంటలు బాగా పండి ప్రజలందరూ సుభిక్షంగా ఉండి స్వామివారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ఆలయ సమస్యలు ఆలయ కమిటీ, పూజారి తన దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం మరియు అభివృద్ధి పనుల విషయమై నియోజక వర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డితో చర్చించి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను ఆహ్వానించిన



గ్రామపంచాయతీ పాలకవర్గానికి, గుడి కమిటీ, గ్రామ పెద్దలకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విప్ వెంట బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, గ్రామ సర్పంచ్ మహేష్, ఉపసర్పంచ్ బాబు, ఆలయ కమిటీ అధ్యక్షుడు జక్కు నారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి లతోపాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాఘమాస జాతర

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



జిల్లా కేంద్రంలోని మానేరు నది తీరాన మాఘ మాస జాతర ఘనంగా నిర్వహించారు. ఆదివారం మాఘ అమావాస్య పురస్కరించుకొని సిరిసిల్ల మానేరు నది తీరాన గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగాభవాని కళ్యాణ మహోత్సవం, రజక సంఘం ఆధ్వర్యంలో మడేలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, నాయిని బ్రహ్మ సంఘం ఆధ్వర్యంలో రామప్ప



రామలింగేశ్వర జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి ఒడి బియ్యాన్ని సమర్పించుకున్నారు. సాయంత్రం మానేరు నది తీరాన జన సముద్రంగా మారింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రభుత్వ విప్ వెంట డిసిసి చైర్మన్ సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, నలినీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్య శిబిరానికి విశేష స్పందన

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని రేపాక గ్రామ పంచాయతీ ఆవరణలోఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని సర్పంచ్ కాత మల్లేశం పేర్కొన్నారు.కరీంనగర్ సుప్రీం హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి దాదాపు 300 మందికి పలు రకాల పరీక్షలు చేశారు.అవసరమున్న వారికి ఉచిత మందులు అందించారు.దాదాపు సుమారు75 వేల విలువ గల మందులను అందించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు డాక్టరు సిరవేణి తిరుపతి మాట్లాడుతూ మండల ప్రజలు ఆరోగ్యాంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టరు ద్యావ రాంరెడ్డి,హాస్పిటల్ సిబ్బంది,ఉపసర్పంచ్ మహేష్,వార్డు సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షులు గూడ బాబు, సంకటి రాజు యాదవ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని పెద్దలింగాపూర్ గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో గొల్లపల్లి గ్రామం ఆదివారం విజయం సాధించింది.ఫైనల్లో తిప్పాపూర్ మరియు గొల్లపల్లి జట్లు తలపడగా గొల్లపల్లి జట్టు ఘన విజయం సాధించింది.జట్టు సభ్యులను సర్పంచ్ రడం లక్ష్మి ్మ ప్రవీణ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒరుపుల లక్ష ్మన్,మీసరగండ్ల అనిల్ కుమార్,ఎంద్ర చందన్,ఒరుపుల రాములు,పొట్ల అనిల్ క్రీడాకారులను అభినందించారు.

## యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘ భవనానికి పెయింటింగ్

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మూడో వార్డులో ఉన్న అంబేద్కర్ సంఘ భవనానికి యువచైతన్య యూత్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు పసుల వేణు తన సొంత ఖర్చులతో పెయింటింగ్ వేయించారు.ఇందులో వార్డు యువత అందరు పాల్గొని స్వచ్ఛందంగా సంఘ భవనానికి పెయింటింగ్ వేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు పసుల వేణు, యూత్ సభ్యులను కాలనీవాసులు,సంఘ పెద్దలు, గ్రామస్తులు అభిన ంందించారు.భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.

## ఇందిరమ్మ కాలనీ లో వారాంతపు సంత

**.తంగళ్ళపల్లిప్రభాతవార్త.**



.గ్రామస్థుల సౌకర్యర్థం గ్రామంలోనే ప్రతి ఆదివారం వారాంతపు సంత ఏర్పాటు చేస్తున్నామని సర్పంచ్ గడ్డం రచన చోటు అన్నారు.ఈ మేరకు తంగళ్ళపల్లి మండలం టెక్స్ టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీలో వారంతపు సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం రచన చోటు,ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్,వార్డు సభ్యులు వడ్డేపల్లి రమ,మాందాటి శారద,కొంపల్లి శ్యామ్,బల్ల లక్ష్మీ ్మపతి, అక్కెల శ్రీనివాస్, మాటేటి రాజు, మామిడల రమేష్, గాలి వీరేశం, అక్కెల్ శ్రీనివాస్, దిడి శ్రీనివాస్, పిసక గురునాథ్, బొగ రంగయ్య, రాచర్ల వేణు, సాదుల భాస్కర్,గ్రామస్తులు,రైతులు తదితరులు పాల్గొన్నారు..

## పల్లెర్ల శివారులో జోరుగా ఇసుక దందా

**ఆత్మకూరు(ఎం), జనవరి 18, ప్రభాతవార్త**

:ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. ట్రాక్టర్ యజమానులు రాత్రింబవళ్లు ఎలాంటి భయం లేకుండా ఇసుకను దొంగతనంగా తరలించి విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ దందా పట్ల సంబంధిత అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.ఇసుక అక్రమ తవ్వకాల కారణంగా భూగర్భ జలమట్టం తీవ్రంగా పడిపోతున్నదని, వ్యవసాయ బావులు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పర్యావరణానికి, వ్యవసాయానికి తీవ్ర నష్టం కలిగిస్తున్న ఈ అక్రమ ఇసుక రవాణాను తక్షణమే నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## సిరిసిల్ల టౌన్ క్లబ్ అధ్యక్షుడిగా చొప్పదండి ప్రకాష్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**



:సిరిసిల్ల పట్టణంలోని టౌన్ క్లబ్ అధ్యక్షుడిగా చొప్పదండి ప్రకాష్ ను ఎన్నుకున్నారు. ఆదివారం నిర్వహించిన టౌన్ క్లబ్ ఎన్నికలలో అధ్యక్షుడిగా గుడ్ల శ్రీనివాస్ పై 23 ఓట్ల మెజార్టీతో చొప్పదండి ప్రకాష్ గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా కోడం శ్రీనివాస్, కోశాధికారిగా వైద్య శివప్రసాద్, కార్యదర్శిగా చేపూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఇరుకుల భాస్కర్ ను ఎన్నుకున్నారు. పలువురు నాయకులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

## ఎన్ టి ఆర్ వర్ధంతి వేడుకలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి వేడుకలు మండలములోని వెల్జీపుర్ గ్రామంలో ఆదివారం నిర్వహించారు.గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షులు బొల్లారం పరశురాం,బొల్లారం ప్రసన్నకుమార్,బొజ్జ శ్రీనివాస్,వోరెం భార్గవ్ రెడ్డి,వోరెం నారాయణరెడ్డి,వంగపెల్లి మోహన్ రెడ్డి,పందిళ్ళ నర్సయ్య,దేశెట్టి నారాయణ,చిలువేరి బాల్ రెడ్డి,చిలువేరు రాజేందర్ రెడ్డి,ఓరెం సాయికిరణ్ రెడ్డి,వంగపల్లి నవీన్ కుమార్,వోరెం దినేష్ రెడ్డి,సుధగోని ఆదినాథ్, సుధీర్,ఎడ్ల అభినయ్ పాల్గొన్నారు.



# గతంలో పార్టీ జెండా మోయనివాళ్లకు టికెట్లు దక్కాయి



## -సీఎంతో కలిసి పనిచేస్తున్న నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశా

## -జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

గతంలో పార్టీ జెండాలు మోయని వాళ్లకు టికెట్లు ఇచ్చిన విషయం నిజం కాదా అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల మోతే పార్టీ కార్యాలయంలో ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారుఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ని జగిత్యాల అభివృద్ధి కి నిధులు కోసం కలవగా బి అర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అసత్య ఆరోపణలు చేసి,కార్యకర్తలను రెచ్చగొట్టి నా ఇల్లు,హాస్పిటల్ పై దాడి చేయించారు. పూర్వకంగా నాపై జిల్లా అధ్యక్షునిగా కనీసం నా వివరణ కూడా కోరలేదు..ఉద్దేశ పూర్వకంగా నాపై ఆరోపణలు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ వారి ఇంటి పార్టీ అయినట్టు ఇష్టా రీతిన మాట్లాడుతున్నారు.ప్రభుత్వం తో కలసి జగిత్యాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నా జగిత్యాల అభివృద్ధి నీ ప్రజలు గమనిస్తున్నారు.ఎవరు ఎలాంటి ఆరోపణలు చేసినా ప్రజలు గమనిస్తారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత డబల్ బెడ్ రూం ఇండ్ల పరిస్థితి ప్రశ్నార్థకం గా మారింది.ముఖ్యమంత్రి కలిశాకనే 34 కోట్లు మంజూరు అయ్యాయి.జగిత్యాల రాయికల్ పట్టణం లో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.రాష్ట్రంలో అత్యదిక నిధులు జగిత్యాలకు వచ్చాయి.నరికేస్తా చంపేస్తా అంటే అది రాజ్యాంగమా...ప్రజలు అభివృద్ధి కోరుకుంటారుహత్య రాజకీయాలు కాదు...రాజ్యాంగం లో ఏ ఆర్టికల్ లో కూడా నరికేస్తా అనే పదం లేదు..సీనియర్ నాయకులు గా ఉండి హింస ను ప్రోత్సహించరాదు.. ప్రజలకు కార్యకర్తలకు ఆదర్శంగా నిలవాలి.ప్రెస్ మీట్ పెట్టుడు కాదు పనులు కావాలి...బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు 1996 లో ఇండిపెండెంట్ , తర్వాత అర్ టి సి జోనల్, జడ్పీటీసీ గా టీడీపీ నుండి పని చేశారు.అప్పుడు ఏండ్లు జెండా మోశారు అని అన్నారు.కోరుట్ల కు ఇంజనీరింగ్ కాలేజీ వస్తెహైదరాబాద్ కు తరలించారు.నడుమంత్రపు సిరి తో అహం తో మాట్లాడడం పనికిరాదు...ముత్యం పెట్ షుగర్ ఫ్యాక్టరీ మీ హయం లో అమ్మారు...ఇప్పుడు అది కూడా మూత పడింది...కాంట్రాక్టర్ గా పని చేశారు కదా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోరుట్ల లో ఎందుకు చేపట్టలేదు..ఇంజనీరింగ్ కాలేజీ లు ఫాం హౌస్ లు మాత్రం నిర్మించుకున్నారు...ఉద్యమ సమయంలో టి ఆర్ ఎస్ లో గెలిచి కాంగ్రెస్ కి ఓటు వేస్తే కేసీఆర్ సస్పెండ్ చేసిన చరిత్ర అందరికీ తెలుసు...విమర్శించే ముందు నీ తప్పులు తెలుసుకో...సీనియర్ కాంగ్రెస్ నాయకుని హయం లో నూకపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల కు 2009 నుండి 14 వరకు స్థల సేకరణ,నిర్మాణం చేశారు.కాంగ్రెస్ హయాంలో ఎందుకు ఇండ్ల నిర్మాణం సీనియర్ నాయకులు పూర్తి చేయలేదు...సీనియర్ నాయకులు ఎన్ని నెలలు జెండా మోస్తే టీడీపీ టికెట్ వచ్చింది..ఎన్టీఆర్ కి వెన్నుపోటు పొడిచి నాదెండ్ల భాస్కర్ కు మద్దతు ఇచ్చారు. ఆ తర్వాతా కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ తీసుకున్నారూ అప్పుడు మీరు పార్టీ పురాయించలేదా ..రాష్ట్రం లో పార్టీ గెలుపు కోసం గెలుపు గుర్రాలకు టికెట్ ఇవ్వాల్సి వస్తుంది..2014 మున్సిపల్ లో టీడీపీ జెండా మోసిన వారికి,ఎన్నికల్లో అప్పుడే వచ్చిన వారికి కాంగ్రెస్ టికెట్ ఎలా ఇచ్చారు..కే సి ఆర్ ఇతర పార్టీ ల నుండి ఎమ్మెల్యే లను చేర్చుకున్నపుడు ఎమ్మెల్యే గా ఉండి సీనియర్ నాయకులు ఒక్కసారైనా ప్రశ్నించారా...ఇప్పుడు ఎందుకు లీడర్ ఆఫ్ ది హౌస్ క్యాబినెట్ హోదా భట్టి గారికి రాలేదు..అనాడు ఎందుకు ప్రశ్నించలేదు..నేను ప్రభుత్వం తో కలిసి పని చేయటం పై చట్టానికి జవాబు ఇస్తా...సీనియర్ నాయకులకు ప్రశ్నించే హక్కు ఏ మాత్రం లేదు..నాది స్పీకర్ పరిధిలో ఉంది అని కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలంగా ఉన్న వారికి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలి అని అన్నారు ...మీడియా సమావేశంలో పాల్గొన్నవారు మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ ఏఎంసీ చైర్మన్ కోలుగురీ దామోదర్ రావు సీనియర్ నాయకులు గట్టు సతీష్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ అడువల లక్ష్మణ్,దుమాలరాజ్ కుమార్ ,శ్రీనివాస్ తిరుమలయ్య ,కూసరి అనిల్ ,తోట మల్లికార్జున్,పద్మావతి పవన్,బద్దం లత, వద్ధి శ్రీలత,గుర్రం రాము,పంబల రాము, బోడ్ల జగదీష్,బిక్షపతి ,రంగు మహేష్, కోరే గంగమల్లు, ఫుర్ఖాన్, ఫారూఖ్,శరత్ రావు,అహమ్మద్,జావేద్ నరేందర్ మతీన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఆత్మీయ సమ్మేళనం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఆత్మీయ సమ్మేళనం విద్యానగర్లోని ఎడ్ల అంగడి సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో తంగూరి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన అర్షకోట రాజగోపాల్రావుకు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణులు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ,ఆర్థికంగా వెనుకబడిన సాటి బ్రాహ్మణులకు ఇదోదికంగా సహాయం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన బ్రాహ్మణులకు అందేలాగా కృషి చేయాలని, జిల్లావ్యాప్తంగా బ్రాహ్మణుల సమగ్ర సర్వే నిర్వహించాలని, తీర్మానించారు. జిల్లాస్థాయిలో బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం త్వరలో నిర్ణయించడానికి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, పొలాస, ధర్మపురి, రాయికల్ పలు గ్రామాల నుండి బ్రాహ్మణ ప్రతినిధులు తోపాటు అఖిల బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఉమాకాంత్ శర్మ, గాయత్రి సేవా సమితి బాధ్యులు కొలిచాల రవీందర్, నారాయణ ,మద్రిపల్లి కొండలరావు, గోవర్ధన్, మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, కొత్తపల్లి శ్రీనివాస్ శర్మ, గణపతి శర్మ, రఘుపతి శర్మ, భారవి శర్మ, సుబ్రహ్మణ్యం, శేషు శర్మ, తదితరులు పాల్గొన్నారు.





# నూతన కార్యవర్గాన్ని అభినంధించిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

**జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షులు గా కోరుకంటి రాము, ప్రధాన కార్యదర్శి గా తునికి సదాచారి తోపాటు నూతన కార్యవర్గం ఎన్నికైంది. కొత్త కార్యవర్గం స్థానికుల అభినందనలు అందుకోవడం తోపాటు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసేందుకు వెళ్లారు. కొత్త కార్యవర్గాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అభినంధించి శాలువాతో సత్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ కులాల్లో ఐక్యతే బలమణి ఇలాంటి బలంతో ఎర్పడిన సంఘాలు మరింత ఉత్సహంతో సంఘ అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు.



# జగిత్యాల వార్త



## తపస్ రాష్ట్ర కార్యదర్శిగా బోనగిరి దేవయ్య

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా బోనగిరి దేవయ్య ఆది వారం హైదరాబాద్ లో జరిగిన తపస్ రాష్ట్ర సమావేశం లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ఉపాధ్యక్షునిగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి గా జిల్లా అధ్యక్షులు గా ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహించి సంఘ బలోపేతానికి కృషి చేశామని ప్రస్తుతం బాధ్యతలు అప్పగించి న సంఘ పెద్దల కు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు విద్నాల రాజశేఖర్ టి.పెంటయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు దేవయ్య ఎన్నిక పట్ల జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు బోయినపల్లి ప్రసాదరావు కొక్కుల రాజేష్ వివిధ మండలాల జిల్లా మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## విశ్వ కళ్యాణార్థం గాయత్రి మహా గాయత్రి యజ్ఞం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**




మోని చొల్లంగి అమావాస్య సందర్భంగా జగిత్యాల లోని గాయత్రి జ్ఞాన మందిర్లో మహా గాయత్రి యజ్ఞము మరియు మృత్యుంజయ హోమము పితృదేవతలకు ప్రీత్యార్థం ప్రత్యేక ఆహుతులు మరియు జన్మదినం పెళ్లిరోజు సందర్భంగా ఆహుతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం మంచే గంగారాం, గడ్డమీది గంగాధర్, పోచమల్ల సంపత్ సహాయకులుగా, దొడ్డవారి విష్ణు నవ్య దంపతులు కుటుంబ సభ్యులు తెడ్డు ల రామలింగం దంపతులు, చక్రిక, శ్రీకరి కుటుంబ సభ్యులు, కొమురవెల్లి లక్ష్మి, బల్మూరు లక్ష్మి, బాలసంకుల సరోజ, లావణ్య, కనికరం లచ్చన్న, చింత భీమయ్య తదితర భక్తులు విచ్చేసి కార్యక్రమం విజయవంతం చేశారని తదుపరి అన్నప్రసాద వితరణ జరిగిందని అధ్యక్షులు కొమురవెల్లి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామ మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆస్పత్రికి వెళ్లి రాజిరెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.చికిత్స అందిస్తున్న సంబంధిత వైద్యులతో మాట్లాడి,మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.రాజిరెడ్డి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీ బస్తీబాట

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

కార్పొరేషన్ రిజర్వేషన్లు ఖరారు కావడంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరిలో దూసుకుపోతుంది. అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ పార్టీ కార్యాలయాలు,వివిధ పార్టీల నాయకుల చేరికలతో ఎన్నికల ప్రచార జోరు కొనసాగుతుంది. 48వ డివిజన్ లో పార్టీ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నయా పైసా ఆశించనని, ఇతరులకు సహాయం చేయడమే తన తండ్రి నేర్పిన విద్య అని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు పదేళ్ల కాలంలో కరీంనగర్లో చేసిన ఆగడాలు ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. అవినీతి, అక్రమాలు, భూకబ్జాల్లో వారు రికార్డు సృష్టించారని ఆరోపించారు. బీఆర్ఎస్ కు అధికారం అప్పగిస్తే ప్రజలను జలగల్లాగా పట్టి పీడిస్తూ, కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారని ఆరోపించారు.పారిశుధ్యం, తాగునీరు, ఇండ్ల పట్టాలు, పోలీసు, రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉంది గనుక నగరంలో సమస్యలు త్వరితగతిన పరిష్కరించుకుంటూ అత్యుత్తమంగా తయారు చేసుకోవచ్చని సూచించారు. సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, ప్రజలంతా గుర్తుపెట్టుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మీసా రమాదేవి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి, మల్లాపూర్ గ్రామంల్లో జాతీసేవా పథకం ఆధ్వర్యంలో రెండవ రోజు లో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్నెంపల్లి గ్రామ సర్పంచ్ మరియు తిమ్మాపూర్ మండల సర్పంచ్ లా ఫోరం అధ్యక్షులు పొన్నం సునిత అనిల్ గౌడ్ గారు, ఉప సర్పంచ్ బూడిద కిషోర్ గారు, వార్డ్ మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, యువకులు వాగేశ్వరి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్ చెన్నమల్ల చైతన్య గారు, అధ్యాపకులు సత్యనారాయణ గారు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ గారి సూచన మేరకు పాఠశాల ఆవరణలో మరియు బస్టాండ్, అలాగే వివిధ స్థలలో చెత్తను తీసి పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డా, కొత్తిరెడ్డి మల్లారెడ్డి, హుజురాబాద్ డిగ్రీ కళాశాల ఇన్చార్జి, రైన్ డ్యాన్స్ అకాడమీ ఇన్చార్జి కృష్ణ సరళ , ఫోక్ సింగర్ బుర్ర సతీష్ గౌడ్ , ఎన్ ఎస్ ఎస్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత చుక్క శ్రీనివాస్ , పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు సత్యనారాయణలు మాట్లాడుతూ విద్యార్థులకు విలువయిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాగేశ్వరి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్,జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్ చెన్నమల్ల చైతన్య , ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు



## కొండాపూర్ వడ్డెర సంఘ నూతన కమిటీ ఏర్పాటు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం కొండాపూర్ లో తెలంగాణ వడ్డెర జన చైతన్య



సంక్షేమ సంఘం కొండాపూర్ గ్రామ వడ్డెర సంఘం గ్రామ శాఖ అధ్యక్షులుగా ఆదివారం రోజున నూతనంగా ఎన్నుకోబడినది. ఇందులో అధ్యక్షులుగా అల్లపు కొమరయ్య, ఉపాధ్యక్షులు పల్లపు సుధాకర్, కోశాధికారి బత్తులకళ్యాణ్, సెక్రటరీ బత్తుల అజయ్, ప్రచార కార్యదర్శులు బోదాసు రవి, కుంచపు సంపత్ సంఘం సభ్యులు బత్తుల రాజయ్య, వల్లపు సమ్మయ్య, బత్తుల రమేష్, మల్లేష్, చెన్నయ్య, రాజు, పవన్, చిన్న మల్లయ్య, నాగరాజు, రాజయ్య ఎల్లయ్య, కనకయ్య పాల్గొన్నారు.

## ప్రజలు ఆశీర్వదిస్తే అలుగునూర్ 8వ డివిజన్ ను అభివృద్ధి చేస్తా....

### ప్రజల ఆశీస్సులతో పోటీ చేస్తున్న..

### ఆశీర్వదించండి సేవ చేస్తా ముంజ శ్రీకాంత్ గౌడ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ కార్పొరేషన్ అలుగునూర్ 8 వ డివిజన్ ప్రజల ఆశీస్సులతో కార్పొరేటర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని మీ అందరి ఆశీర్వాదం నాపై ఉండాలని ముంజ శ్రీకాంత్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న మునిసిపల్ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు.డివిజన్ అభివృద్ధి కోసం ఆదివారం మేనిపెస్టో రిలీజ్ చేశారు.అలుగునూర్ డివిజన్ పరిధిలోని ఆడబిడ్డ జన్మిస్తే రూ.10,116 డిపాజిట్,చౌరస్తా వద్ద ప్రయాణికులు, డివిజన్ ప్రజల సౌకర్యార్థం సులబ్ కాంప్లెక్స్ నిర్మిస్తాను. డివిజన్లో ఎవరు మరణించిన దహన సంస్కారాల ఖర్చుల కోసం రూ.5,000 వేలు, అలాగే స్మశాన వాటిక నిర్మాణం, డివిజన్ పరిధిలోని ఇంట్లో ఎవరైనా మరణిస్తే ఇల్లు వదిలిపెట్టిన వారికి తాత్కాలికంగా ఉండడానికి డివిజన్ పరిధిలోని బిల్డింగ్ నిర్మిస్తాను. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. అలాగే నిరుపేదలకు వైద్యం అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ మంజూరుకు కృషి చేస్తాను. ముఖ్యంగా డ్రైనేజ్ సమస్య పరిష్కరిస్తాను.అభివృద్ధి దిశగా ప్రణాళిక పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక సహాయం గ్రామంలో ఎలక్ట్రికల్ లైట్లు చీకటి రహిత సమస్యలు, గ్రంథాలయం ఏర్పాటు వంటి 8 హామీలతో కూడిన ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారు.పక్షపాతం లేకుండా పారదర్శక పాలన ప్రజలకు ప్రతి క్షణం అందుబాటులో ఉంటాను 8 వ డివిజన్ ప్రజల సహకారం తమకు తప్పకుండా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.







## డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ సిపి

వరంగల్ క్రైం జనవరి 18 ప్రభాతవార్త



వరంగల్ మామూనూర్ నాల్గవ పటాలంలో అధికారులు, సిబ్బంది కోసం నూతనంగా నిర్మించిన గృహ సముదాయంతో పాటు బ్యాట్మెంటన్ క్రీడ ఆడిటోరియాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ డిజిపి బి. శివధర్ రెడ్డిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. డిజిపిని కలసినవారిలో వరంగల్ కమిషనరేట్ డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, మామూనూర్ ఏసీపీ వెంకటేష్ వున్నారు.

## రాజకీయ దురందరుడు స్వర్గీయ ఎన్.టి.ఆర్..

### ఎన్.టి.ఆర్ వర్థంతి సందర్బంగా పలు సామాజిక కార్యక్రమాలు..

### టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవీందర్

వరంగల్ సిటీ జనవరి 18 ప్రభాతవా

ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో రాజకీయ విప్లవన్ని తీసుకు వచ్చిన ఘనత స్వర్గీయ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు డా.నందమూరి తారక రామారావు అని టిడిపి సీనియర్ నాయకులు మాజీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవీందర్ అన్నారు. ఆదివారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.ఆర్ 30వ వర్థంతి సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం పోచం మైదాన్ సర్కిల్లో అయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిలువేరు రవీందర్ మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయంగా తెలుగు ప్రజల ఆరాధ్య దైవంగా నిలిచిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి రాజకీయ వర్గాల్లో నూతన వొరవడి సృష్టించారని తెలిపారు. తెలంగాణలో పోలీస్ పటేల్ పట్వారి వ్యవస్థ ఉన్న రోజుల్లో పోలీస్ పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండలి వ్యవస్థను తీసుకువచ్చి ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఇప్పటికీ 35 రూపాయల పెన్షన్ 2 రూపాయలకే కిలో బియ్యం కంట్రోల్ షాపులపై ధోతి చీర రైతులకు ఉచిత కరంటూ ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు మహిళలకు విద్యలో రాణించాలని పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించాడని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికీ అవే పథకాలు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సింగారపు దేవేందర్, ఏలుగు వెంకటేశ్వర్లు, శిరబోయిన రాజు, కాంద్రాతి రాజు, పోలేపాక సాయి కుమార్, బజ్జూరి వీరేశం, కాంద్రాతి శ్రీకాంత్, కాంద్రాతి చిన్న రవి, బేరా సాంబయ్య, బరిగెల ప్రభాకర్, పిట్ట సత్యనారాయణ, సింగారపు మురళి తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్కలలో క్రికెట్ టోర్నమెంట్..

మనకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని కొండపల్కల గ్రామంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం నిర్వహించడం జరిగింది. క్రీడా పోటీలను రంగు సంపత్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంపత్ గౌడ్ మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. గ్రామంలోని క్రీడాకారులకు ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. యువత చదువుతోపాటు క్రీడాలలో రాణించాలన్నారు. నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి, రెండవ బహుమతి లను బహుమతులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జనగామ శంకర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నల్లగొండ కొమురయ్య గౌడ్, బండి కొమురెల్లి (టీచర్), కొరిమి విష్ణు, వార్డు సభ్యులు వాసల భానుచెందరు, భూమేష్ యాదవ్, రేగుల ప్రవీణ్ ముదిరాజ్, ఎరవేని రవి , ఇజ్జగిరి సంపత్, ఎఎరుకొండ లక్ష్మయ్య ,బొల్లం శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్, క్రీడాకారులు, పాల్గొన్నారు



# జమ్మికుంటలో.. లిడ్‌క్యాప్ భూములను కాపాడండి..

## తక్షణమే కార్పోరేషన్ ఏర్పాటు చేయండి..

## రాష్ట్ర అధ్యక్షులు వీరస్వామి..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో తక్షణమే లిడ్ క్యాప్ సంస్థను పున:రుద్ధరించి, సంస్థకు సంబంధించిన భూములను రక్షించాలని కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో లిడ్ క్యాప్‌కు కేటాయించిన కోట్లాది రూపాయల భూములు ఆక్రమణలకు గురైయ్యాయని, తక్షణమే లిడ్ క్యాప్ సంస్థకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్, డైరెక్టర్‌లను నియమించాలని లిడ్ క్యాప్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి, జనరల్ సెక్రటరి మొలుగు రాజులు డిమాండ్ చేసారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో 25ఎకరాల విస్తీర్ణంలో లెదర్ ఇండస్ట్రీని ప్రారంభించినప్పటికి సుమారు ఎకరాల భూమి అన్యాక్రాంత అయిందని, ఆ భూములను స్వాదీనం చేసుకుని సంస్థను రక్షించాలని వారు డిమాండ్ చేసారు. రెండు వందల మందికి పైగా చర్మకారులు, దళిత మేధావులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనాడు ఇండస్ట్రీ ప్రారంభించినప్పుడే మాస్టర్, ఆర్టిజెన్స్ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికి నేటికి అమలు కాలేదన్నారు. లిడ్ క్యాప్ భూములు ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని గచ్చిబోలిలోని 42ఎకరాలలో ఆగష్టు 18 2025నాడు గవర్నమెంట్ జివో ఎటిసిఎల్ పెట్రోలింగ్ బంకులకు లీజు కోసం 3.21 ఎకరాలను 33సంవత్సరాలు లీజుకు ఇస్తున్నామని జివో ఇచ్చారని, దీనివల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని రాష్ట్ర నాయకులు వీరస్వామి, రాజులు ఆవేదన వ్యక్తం చేసారు. గవర్నమెంట్ జీవో ఆర్టి నెంబర్ 131ను వెంటనే రద్దు చేసి యూనిట్ మాల్ 50 అంతస్తులలో మాకు 50శాతం వాటా కల్పించాలని వారు డిమాండ్ చేసారు. లిడ్ క్యాప్ కార్పోరేషన్‌ను తక్షణమే పున:రుద్ధరించి చైర్మన్, డైరెక్టర్‌లను నియమించాలన్నారు. లిడ్ క్యాప్ కార్పోరేషన్‌లకు 12వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలన్నారు. మాదిగలకు కేటాయించిన లిడ్ క్యాంపు భూములలో మాదిగల అభివృద్ధి కోసం పరిశ్రమలు స్థాపించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేసారు. లిడ్ క్యాపు భూములు కబ్జా కాకుండా హైడ్రా తరహా చట్టం తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఆరెపల్లి రాజేందర్, డాక్టర్ రాజమౌలి, రవీందర్, మొగిలి, జన్నె కొండయ్య, ఓం ప్రకాష్, మేడిపల్లి రమేష్, జాన్ దర్శనం, గుమ్మడి సతీష్, జమ్మికుంట మలుపు చర్మకారుల సంఘం సొసైటి రామంచ రాజారం, కల్వల శంకర్‌లతోపాటు రాష్ట్ర నలుమూలాల నుండి వందమందికి పైగా చర్మకారులు పాల్గొన్నారు.



# సురక్షితమైన డ్రైవింగ్ తో ప్రాణాలకు మేలు

## -- ఎంవిఐ కంచి వేణు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

వాహనాల డ్రైవర్లు సురక్షిత డ్రైవింగ్‌తో ప్రాణాలకు మేలు జరుగుతుందని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. ఆదివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ సందర్భంగా రోడ్డు భద్రతా నియమాల పై లారీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్ల నిర్లక్ష్యం వల్లనే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. వాహనాల కండీషన్ ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని అన్నారు. పరిమితికి లోబడి వాహనాల లోడ్ ఉండాలని, వాహనాలు నిర్లక్ష్యం నడపడం, కండీషన్ లేని వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలా మంది ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ప్రధానంగా రాష్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ లోడ్, రాంగ్ రూట్, కండిషన్ లేని వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలకు కారణమవుతున్నాయని అన్నారు. భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు విశ్రాంతి తీసుకోకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అనంతరం రోడ్డు భద్రత పై డ్రైవర్‌లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.



# ఆర్టీసీ రిటైర్డ్ డైరీ ఆవిష్కరించిన వి. ప్రణవ్ బాబు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని విఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర 2026 డైరీని సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని, ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం, తాను కట్టుబడి ఉన్నానని, దాంతో పాటు కొన్ని సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారని, వాటిని పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందరికి అందేలా తాను చూసుకుంటానని, ఆ బాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు మార్త రవీందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ముస్తాబైన సర్పంచుల ఓరియంటేషన్ శిక్షణా కేంద్రం "గంగాదేవి పల్లె ఈటిసి కేంద్రం"

*గీసుగొండ ప్రభాతవార్త:*

గీసుకొండ మండలంలోని గంగాదేవి పల్లె ఈ టి సి శిక్షణా కేంద్రము జిల్లాలోని 11 మండలాల నుండి 317 మంది సర్పంచులకు నాలుగు విడతల్లో జనవరి 19 నుండి ఫిబ్రవరి 20 వరకు శిక్షణ ఇవ్వనున్నారు. అందులో భాగంగా మొదటి విడుతగా 3 మండలాలలోని గీసుకొండ, చెన్నారావుపేట, సంగం మండలాల్లోని 84 మంది సర్పంచులకు శిక్షణా తరగతులను19 సోమవారము నుండి 23 వరకు నిర్వహించనున్నారు. అందుకుగాను గంగదేవిపల్లి శిక్షణా కేంద్రంను సర్వం సిద్ధం చేశారు. సర్పంచ్లకు శిక్షణకు సరిపోయే2 సెమినార్ హాల్స్, వసతి ,భోజన సౌకర్యాల ఏర్పాటు కోసం టి వో టి లు, ఎంపీవోలు, పంచాయతీ అధికారులు ,ట్రెనింగ్ సెంటర్ మేనేజర్ అందరూ కలిసి ఏర్పాట్లు చేశారు.

# హుజూరాబాద్ వార్త

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సిఐ

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రతినెల అమావాస్య రోజు శ్రీ వాసవి అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏడాదిగా అన్నదాన



కార్యక్రమం జరుగుతుంది. ఏడాది పూర్తయిన సందర్భంగా ఆదివారం హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సేవా సమితి ఏడాదిగా అన్నదానం నిర్వహించడం అభినందించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ హుజురాబాద్ సిఐ కరుణాకర్ ముఖ్య అతిథిగా హాజరై అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు గందె శ్రీనివాస్, సుద్దాల హరి శంకర్, నార్ల రాజేందర్, గర్రెపల్లి క్యాస ఉపేందర్, శ్రీనివాస్, క్యాస చక్రధర్, నూక శ్రీనివాస్, కటకం శ్రీనివాస్, శీల రాజేంద్ర ప్రసాద్, చందా చంద్రగుప్త, నార్ల నారాయణ, రేణికుంట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బేతిగల్ లో చోరి...

## -- ఆభరణాల అపహరణ...

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన కొక్కిరాల



కిషన్ రావు ఇంట్లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఇంట్లోని 75 వేల రూపాయలు విలువ గల బంగారం, 7500 రూపాయల విలువ గల వెండి తో పాటు విలువైన కాగితాలు అపహరించుకపోయారని, బాధితుడు కిషన్ రావు ఫిర్యాదు మేరకు జమ్మికుంట రూరల్ సిఐ కె. లక్ష్మి నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి లు చోరి జరిగిన తీరును పరిశీలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నేడు వరంగల్ మార్కెట్ పునఃప్రారంభం

*వరంగల్ సిటి జనవరి18 ప్రభాతవార్త*

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ సుదీర్ఘ విరామం అనంతరం వ్యవసాయ మార్కెట్ జనవరి 19 సోమవారంపునఃప్రారంభం కానుంది. ఈనెల లో వచ్చిన 14న భోగి,15సంక్రాంతి, శుక్రవారం కనుమ, శనివారం,ఆదివారం వారాంతపు సెలవుల నేపథ్యంలో మార్కెట్ బంద్ ఉంది.సోమవారం ప్రారంభం కానుండగా రైతులు ఎక్కువగా సరుకులు తీసుకు వస్తారని అంచనా వేస్తున్నారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కు సరుకులు తీసుకు వచ్చే రైతులు నాణ్యమైన సరకులను మార్కెట్ కు తీసుకొని వచ్చి మంచి ధర పొందాలని అధికారులు సూచించారు. ఉదయం 6 గంటల నుంచి మార్కెట్లో కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయని తెలిపారు.

# గౌడ్స్‌ను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్న రాజకీయ పార్టీలు

గత మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క గౌడ అభ్యర్థికి కూడా అవకాశం ఇవ్వలేదు

గౌడ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చే పార్టీకే తమ మద్దతు

పెద్దపల్లి నియోజక వర్గ గౌడ జెఎసి నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మున్సిపాలిటీలో గౌడ సామాజిక వర్గానికి చెందిన సుమారు 10 వేలకు పైగా ఓటర్లు ఉన్నారని, అయితే రాజకీయ పార్టీలు తమను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయని పెద్దపల్లి నియోజకవర్గ గౌడ సంఘాల జేఏసీ నాయకులు మండిపడ్డారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌడ సంఘాల జేఏసీ నాయకులు బొబ్బిలి రాజమౌళి గౌడ్, పడాల కొమరయ్య గౌడ్, బాలసాని వెంకటేష్ గౌడ్, పడాల సతీష్ గౌడ్ మాట్లాడారు. గౌడ కులస్తులను జెండాలు మోసే కార్యకర్తలుగా మాత్రమే వాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క గౌడ అభ్యర్థికి కూడా కౌన్సిలర్‌గా పోటీ చేసే అవకాశం ఇవ్వకపోవడం శోచనీయమని, ఈ వివక్షను ఇకపై భరించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. పెద్దపల్లి మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో కనీసం 4 వార్డులను గౌడ సామాజిక వర్గానికి కేటాయించాలని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ సహా అన్ని రాజకీయ పార్టీలను వారు డిమాండ్ చేశారు. గౌడ సామాజిక వర్గానికి మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయంగా ప్రాధాన్యత



కల్పించే పార్టీకే మద్దతు ఇచ్చి గెలిపించుకుంటామన్నారు. ఏ పార్టీ అయితే తమ సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిచ్చి టికెట్లు కేటాయిస్తుందో, ఆ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తమ సంఘం శ్రేణులన్నీ ఏకతాటిపై నిలిచి సంపూర్ణంగా మద్దతు తెలుపుతాయని ప్రకటించారు. గతంలో బాలసాని సురేష్ గౌడ్ వంటి నాయకులను భారీ మెజారిటీతో గెలిపించుకున్న చరిత్ర తమకు ఉందని గుర్తు చేస్తూ, రాజకీయ పార్టీలు తమ సామాజిక వర్గంపై చిన్నచూపును వీడాలని కోరారు. ఒకవేళ తమ డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తే, రాబోయే ఎన్నికల్లో గౌడల ఐక్యతను, తమ సత్తా ఏంటో రాజకీయ పార్టీలకు రుచి చూపిస్తామని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో గుర్రం సదానందం గౌడ్, బండారి సునీల్ గౌడ్, బండారి సుమన్ గౌడ్, బండి నరేందర్ గౌడ్, అడ్డిగుంట శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితులు పాల్గొన్నారు.

# నిజాయితీ గల జర్నలిజానికి మారుపేరు వార్త

-అవినీతి కుంభకోణాలను నిర్భయంగా బయటపెట్టిన ఖ్యాతి కీర్తి

-వార్త పత్రిక భవిష్యత్తులోనూ మరిన్ని మంచి కథనాలతో ముందుకు సాగాలి

-నిజాలను నిర్భయంగా వెలికితీయడంలో వార్త ది ప్రత్యేక శైలి

-జూలపల్లి తహసీల్దార్ బి. వనజ

జూలపల్లి, ప్రభాతవార్త:

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిలా నిలవాలని జూలపల్లి తహసీల్దార్ బి. వనజ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తెలుగు జాతీయ దినపత్రిక వార్త 2026 క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అనేక అక్రమాలను, అవినీతి కుంభకోణాలను నిర్భయంగా బయటపెట్టిన ఘనత వార్త దినపత్రికకు ఉందని కొనియాడారు. ఎప్పటికప్పుడు వాస్తవాలను ప్రజలకు చేరవ చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికలు కీలక పాత్ర పోషించాలని ఆమె సూచించారు. అదే స్ఫూర్తితో వార్త పత్రిక భవిష్యత్తులోనూ మరిన్ని మంచి



కథనాలతో ముందుకు సాగాలని, పాఠకులందరి మన్ననలను పొందాలని ఆమె ఆకాంక్షించారు. బాధ్యతాయుతమైన జర్నలిజంతో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జూలపల్లి వార్త రిపోర్టర్ కత్తెర్ల శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్, జూలపల్లి ఉప సర్పంచ్ కొప్పుల మహేష్, వార్డు సభ్యులు ఆవుల రాజ్ కుమార్, ఏదుల్ల కనకయ్య, మెరుగు రమేష్ పాల్గొన్నారు.

# నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు

అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

కుంధారి శ్రీనివాస్‌రెడ్డి

రామగుండం ఏరియా లైన్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆగ్రహం

గోదావరిఖని , ప్రభాత వార్త:

రామగుండం ఏరియా లైన్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతిష్టను దెబ్బతీసేలా కొందరు వ్యక్తులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సహించేది లేదని సంఘం అధ్యక్షుడు కుంధారి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం స్థానిక గంగానగర్ లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాస్తవాలను వక్రీకరిస్తున్నారు.. గత కొన్ని రోజులుగా కదారి సంతోష్ రావు, కంది శ్రీధర్ అనే ఇద్దరు వ్యక్తులు ప్రస్తుత కమిటీపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ, కోర్టు కేసులు పెట్టి సంఘం ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు. వారు సంఘానికి చేసిన అన్యాయం, కలిగించిన నష్టంపై త్వరలోనే అన్ని ఆధారాలతో పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఆయన స్పష్టం చేశారు. సుమారు 250 మంది యజమానులను తప్పుదోవ పట్టించి, దొంగ సంతకాలతో కలెక్టరుకు, ఇతర అధికారులకు ఫిర్యాదులు చేయడం శోచనీయమన్నారు. కమిటీ కృషితో పెరిగిన లోడింగ్‌లు.. ఈ సందర్భంగా పలువురు లారీ యజమానులు మాట్లాడుతూ, ప్రస్తుత కమిటీ బాధ్యతలు స్వీకరించిన తర్వాతే అసోసియేషన్ బలోపేతమైందని పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సహకారంతో ఈ ప్రాంత లారీ యజమానులకు ఉపాధి మెరుగుపడింది. బొగ్గు, యూరియా, జిప్సం వంటి లోడింగ్‌లు గతంలో కంటే గణనీయంగా పెరిగాయి. వడ్ల రవాణా టెండర్లను సైతం సంఘం దక్కించుకోవడం ప్రస్తుత కమిటీ పనితీరుకు నిదర్శనమని వారు తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘంపై బురదజల్లే ప్రయత్నం చేస్తే లారీ యజమానులందరూ ఏకమై బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో లారీ యజమానులు పాల్గొన్నారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలోని, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో, అమావాస్య పురస్కరించుకొని అద్వైత శ్రీ చక్రపీఠం, శ్రీపాద లక్ష్మీ నరసింహ శాస్త్రి, ఆధ్వర్యంలో చండీ హోమం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఈ హవనంలో పాల్గొన్నారు. ప్రతి అమావాస్య రోజు, ఈ ఆలయంలో చండీ





హవనం జరుపుతామని, లక్ష్మీ నరసింహ శాస్త్రి తెలిపారని, ఈ హవనంలో ఎవరైనా పాల్గొనవచ్చని తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## ఖమ్మం తరలిన సిపిఐ, ఏఐటియుసి నాయకులు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సిపిఐ శత జయంతి వేడుకల ముగింపు సందర్భంగా ఖమ్మంలో జరిగిన భారీ బహిరంగ సభకు సిపిఐ కమాన్‌పూర్ మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం ఆధ్వర్యంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఆదివారం ఆయన పచ్చ జెండా ఊపి ప్రత్యేక బస్సుల్లో ఖమ్మంకు బయలుదేరారు. తరలివెళ్లిన వారిలో ఏఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.ప్రకాష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఏఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, నాయకులు శ్యాంసన్, సాంబశివ రావు, అన్నారావు, పుల్లయ్య, కొండ్రా సత్యనారాయణ, చొప్పరి శంకర్, బుర్ర తిరుపతి, సురేష్, సెగ్గం శంకర్, వి.మహేందర్, తాళ్లపల్లి నారాయణ, నాగుల శ్రీనివాస్, బొంత రాజు, కుమారస్వామి తదితరులున్నారు.

## ఎన్‌టిఆర్‌కు భారత రత్న ఇవ్వాలి

-పెద్దపల్లిలో ఎన్‌టిఆర్ 30వ వర్ధంతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు స్వర్గీయ ఎన్‌టిఆర్‌కు భారత రత్న ఇవ్వాలని ఎన్‌టిఆర్ అభిమాన సంఘం నాయకులు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్‌టిఆర్ 30వ వర్ధంతిని పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ అయ్యప్ప టెంపుల్ వద్ద గల ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎన్‌టిఆర్ అభిమాన సంఘం నాయకులు బొద్దుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ సినీ రంగంలోనే కాకుండా రాజకీయంగా రాణించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి బడుగు, బలహీన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా ముద్ర వేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, కనగర్తి సర్పంచ్ ఎడవల్లి శంకర్, తూముల శ్రీనివాస్, గోపి, శ్రీపతి ప్రభాకర్, బూత్ కురి నర్సింగు, మహమ్మద్ సలీం, ఆసిఫ్, కలువల శంకర్, పాల గోపాల్, దేవరకొండ రాజు, నక్క సంతోష్, ముక్కెర రాజేశం తదితరులున్నారు.

## కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

తెలంగాణా ప్రభుత్వం, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న తెలంగాణా స్టేట్ స్టడీ సర్కిల్ కరీంనగర్ బ్రాంచ్‌లో స్టేట్, సెంట్రల్ సర్వీసు ఉద్యోగాలతో పాటు బ్యాంకింగ్, రైల్వే, స్టాఫ్ సెలక్షన్ ఉద్యోగాలకు ఉపయోగపడే 5 నెలల ఫౌండేషన్ కోర్స్ 202526 లో 100 మందికి ఉచిత భోజన వసతి సౌకర్యాలతో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వి.రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో శిక్షణ తరగతులను నిర్వహిస్తారని, ఉచిత శిక్షణకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రస్తుత కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు చెందిన అర్హత గల నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ యువతి, యువకులు దరఖాస్తు చేయవచ్చని తెలిపారు. దరఖాస్తుదారులు ఏదైనా డిగ్రీ కనీస అర్హత కలిగి ఉద్యోగ నిబంధనల ప్రకారం అర్హులై ఉండి కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షలలోపు ఉండాలన్నారు. ఇతర వివరాలకు 04023546552, 8121626423, 9885218053 సంప్రదించాలని తెలిపారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలకు 20న జాబ్ మేళా

మల్యాల/ప్రభాతవార్త

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించేందుకుగాను ఈ నెల 20న జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంప్లాయిమెంట్ అధికారి సత్తెమ్మ ఒక ప్రకటన తెలిపారు, వెంకట్ సాయి ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్, జాన్ డియర్ ట్రాక్టర్స్ కంపెనీ డీలర్ జగిత్యాల కు సంబంధించి కథలాపూర్, ధర్మపురి సర్వీస్ విభాగంలో ఉన్న 30 ఖాళీల భర్తీ చేయడం గాను ఎస్ఎస్సి/ ఐటిఐ మెకానికల్ చదివిన వారికి ప్రాదినతో ఉంటుందని తెలిపారు, ఇంటర్వ్యూలలో ఎంపికైన అభ్యర్థులకు జగిత్యాల కొత్తలాపూర్ ధర్మపురిలలో పనిచేయాల్సి ఉంటుందని, నెల వేతనం రూ.8000 నుండి రూ, 10000 అదనంగా ఇన్సెంటివ్ అందజేస్తారని పేర్కొన్నారు, ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 20న ఉదయం 10:30 కి జగిత్యాల కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి కార్యాలయం రెండవ అంతస్తు ర్యూ నెంబరు 208 లో జరిగే ఇంటర్వ్యూకు అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లతో హాజరుకావాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్యమ్మ తెలిపారు,

## నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు



కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని చికెన్ సెంటర్లు, కిరాణా దుకాణాలు, టిఫిన్ సెంటర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని రూ.4వేల 6వందల జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చెయ్యని దుకాణా దారులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసి రూ.5వేల 944 ఫీజు కట్టించడం జరిగింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని, ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలన్నారు. వ్యాపార, కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్ డబ్ల్యు ఎం 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడునని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ , ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగులపేట గ్రామంలో 200506 పదవ తరగతి పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. చిన్ననాడు స్కూల్ టైం లో జరిగిన ఆనంద స్మృతులను నెమరు వేసుకుని ఆనందంగా గడిపారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ కి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి



మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలంలో ఆటో యూనియన్ కు మల్యాల క్రాస్ రోడ్ వద్ద గల వరద కాలువ సమీపంలో 5 గుంటల స్థలం కేటాయించాలని మల్యాల మారుతి ఆటో యూనియన్ సభ్యులు, స్థానిక ఉపసర్పంచ్ కటకం వినయ్ ఆధ్వర్యంలో ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును కలిసి విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా మండలంలోని 11 గ్రామాలకు చెందిన 246 మంది నిరుద్యోగులు ఆటోలు నడుపుతున్నట్లు, మల్యాల క్రాస్ రోడ్డు వద్ద ప్రయాణికుల కోసం ఆటోలు నిలపడం వల్ల రోడ్డు పక్కనే ఉన్న ఇంటి యజమానులతో ప్రతిరోజు వాగ్వాదం జరుగుతుందని, వరద కాలువ వద్ద అసోసియేషన్ కి స్థలం కేటాయిస్తే, వాహనాల నిలుపుకొనుటకు, సీరియల్ పద్ధతిలో క్రాస్ రోడ్డు వద్దకి ఆటోలు పంపించడానికి సౌకర్యవంతంగా ఉంటుందని ఎమ్మెల్యేకు వివరించారు, ఆటోపై ఆధారపడి ఉపాధి పొందుతున్న తమకు భూమిని కేటాయించాలని వారు వినతి పత్రం అందజేశారు,

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు తాటిపల్లి గురుకుల విద్యార్థి ఎంపిక

మల్యాల/ ప్రభాతవార్త



ఈనెల 19 నుండి 23 వరకు హిమాచల్ ప్రదేశ్ లో జరిగే జాతీయస్థాయి అండర్ 19 కళాశాలల కబడ్డీ పోటీలకు మల్యాల మండలం తాటిపల్లి ప్రభుత్వ బాలికల గురుకుల ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థి బానహారిక ఎంపికైంది, గత అక్టోబర్ నెలలో హారిక మహబూబాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 కళాశాలల కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు ప్రాతినిత్యం వహించింది, హారిక ఇప్పటికీ ఎనిమిది సార్లు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని పతకాలు సాధించి రికార్డు సృష్టించింది, కాగా జాతీయస్థాయిలో పోటీలకు హారిక ఎంపిక కావడం పట్ల తాటిపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభినందించారు,

## మార్కండేయ జయంతికి ఎమ్మెల్సీ ని ఆహ్వానించిన పద్మశాలీలు



మల్యాల/ప్రభాతవార్త

భక్త మార్కండేయ జయంతి పురస్కరించుకుని ఈ నెల 21న మల్యాల మండలం ముత్యంపేటలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించే ఉత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్సీ ఎల్గందుల రమణను ఆదివారం పద్మశాలి సంఘం నాయకులు కలిసి ఆహ్వానించారు, అంతేకాకుండా, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి , ఆదవాల జ్యోతి లను కూడా ఈ సందర్భంగా ఆహ్వానించినట్లు పద్మశాలి సంఘం నాయకులు తెలిపారు, కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ముల్కమల్లయ్య, మాజీ ఉప సర్పంచ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు కొండపల్తిని త్రినాథ్ , పద్మశాలి సంఘం నాయకులు, బాలె శ్రీనివాస్, విశ్వనాథ్, గంగాధర్, నవీన్, వేముల మణికంఠ, భోగ శివకుమార్, గంగ మల్లు పాల్గొన్నారు,




## ఫుట్ బాల్ క్రీడాకారిణి కి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త,



జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి ప్రతిభను గుర్తించి సన్మానం చేసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు బిజెపి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్ . ఈ మేరకు3 వ వార్డ్ గుజ్జేటి మల్లేశం చిన్న కూతురు గుజ్జేటి అశ్విత జాతీయ స్థాయి ఫుట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ నెల 21 న మణిపూర్ లోని ఇంఫల్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు వెళ్లాల్సి ఉంది కాని ప్రయాణ ఖర్చులు భారంగా ఉండడం తో వారి ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడం తో బీజేపీ చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ ని సంప్రదించడం తో అమ్మాయి ప్రతిభ గుర్తించి అమ్మాయిని శాలువతో సత్కరించి 10000/ రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 3 వ వార్డు వాస్తవ్యులు కొమ్మనవేని విఠల్, చిల్ల శ్రీను, చిల్ల మహేష్, గౌరవేణి మధు, పొన్నాల రాజేష్, రాహుల్, అభి, మని సాయి, సాయి తేజ ,మనోజ్, అజయ్, త్రినేష్, మనీష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరికి జీవిత బీమా ఉంటేనే ధీమా

చొప్పదండి ప్రభాతవార్త,



ప్రతి ఒక్కరికి జీవిత బీమా ఉంటేనే వారికి ఆ కుటుంబానికి దీ. వ నా ఉంటుందని కరీంనగర్ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ చారి అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో ఎల్ఐసి పాలసీదారుడు దూస పవన్ కుమార్ గత కొద్ది రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందగా నామినీకి జీవిత బీమా చెక్కును అందజేసి మాట్లాడారు నేడున్న పరిస్థితులలో ప్రతి ఒక్కరు జీవిత బీమా పాలసీలను చేసుకోవాలని సూచించారు ఏదైనా జరగరాని సంఘటనలు జరుగుతే ఆ కుటుంబానికి ఆ పాలసీ ధీమాగా నిలుస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కిరణ్ కుమార్ వికాస్ అధికారి ఎస్ వాసుదేవారెడ్డి ఎల్ఐసి అడ్వైజర్ ఎలిగేటి మల్లేశం పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన



చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధి లోని ఆర్నకొండ గ్రామంలో 5వ వార్డు సభ్యులు కాయిత సాయి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్తుల నుండి మంచి స్పందన లభించింది గ్రామానికి చెందిన సుమారు 500 మందికి పైగా వైద్య పరీక్షలను నిర్వహించారు, ఈ వైద్య శిబిరం ఆర్కెహాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించారు . ఈ శిబిరం లో ఉచితంగా బీపీ,షుగర్ పరీక్షలతో పాటు పలువురికి వివిధ పరీక్షల నిమిత్తం రక్త నమూనాలు సేకరించి కావలసిన మందులు అందించారు ఈ కార్యక్రమంలో వైద్యులు బండారి రాజుకుమార్, సాయికృష్ణ ప్రియ, భాజపా మండల అధ్యక్షులు మొగిలి మహేష్, సర్పంచ్ వడ్లూరి లక్ష్మి భూమయ్య. ఉప సర్పంచ్ అనిల్ , దుశాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి , వెంకటరమణ , గుంట ఐలయ్య, రాపెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# ఆధార్ సేవలకు మోక్షమెప్పుడో?

## -మూడేళ్లగా పనిచేయని ఆధార్ సెంటర్

## -ఇబ్బంది పడుతున్న 28 గ్రామాల ప్రజలు

కోనరావుపేట ప్రభాతవార్త:



కోనరావుపేట మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రం కొన్నిరోజులుగా పనిచేయ కపోవడంతో అన్ని గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సుమారు మూడేళ్లగా మూసి ఉండ దంతో ఆధార్ సేవలకోసం మండల ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండలంలోని 28 గ్రామాలకు కలిపి ఒకే ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యా లయం పక్కన ఏర్పాటు చేసిన ఈ సెంటర్ లో అన్ని గ్రామాల ప్రజలకు ఆధార్ సేవలు అందుతుండేవి. ఆధార్ నమోదు, ఆధార్ లో చిరునామా, వయస్సు, పేరులో తప్పులు జిల్లా కేంద్రం మార్పిడి తదితర అన్ని రకాల సేవలు అం దుతుండేవి. ప్రతి రోజూ వివిధ గ్రామాల నుంచి ప్రజలు వచ్చి తిరిగి వెళ్తున్నారు. 2015 ముందుకంటే ఆధార్ గుర్తింపుకార్డు పొందిన వారు యూఐడీఏఐ ఆదేశాల ప్రకారం సంబంధిత పత్రాలతో తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలి. 15 ఏళ్ల చిన్నారులుబయోమెట్రిక్ అప్డేట్ చేసుకోవాలి. ఇందుకోసం సదరు వ్యక్తులు ఆధార్ నమోదు కేం ద్రానికి వెళ్లాలి. ఉమ్మడి జిల్లా పేరును మార్చినూతన జిల్లా చేర్చాలంటే ఆధార్ సెంటర్ కు వెళ్లాలి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మండల కేంద్రానికిఖి వస్తే ఆధార్ సెంటర్ మూసేసి ఉంటుంది జిల్లా కేంద్రానికి వెళ్లి ఆధార్ ను సరి చేసుకుంటున్నారు. కొందరు పిల్లలకు ఆధార్ కోసం ఇక్కట్లు పడుతూ జిల్లా కేంద్రానికి వెళ్తున్నారు రోజు గ్రామాల నుంచి రావడం, తాళంవేసి ఉండడంతో తిరిగి వెళ్లిపోవడం జరుగుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆధార్ కేంద్రని వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

### త్వరలోనే ప్రారంభిస్తాం

### -తాసిల్దార్ వరలక్ష్మి

కోనరావుపేటలో ఆధార్ సేవలను పునరుద్ధ రిస్తాం. కొన్ని కారణాలతో మండలకేంద్రం లోని ఆధార్ నమోదుకేంద్రం సేవలను నిలిపి వేశారు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే ప్రారంభిస్తాం అని అన్నారు

# చందుర్తిలో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో టీడీపీ మండల అధ్యక్షులు లింగంపల్లి వెంకటి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగంపల్లి వెంకటి మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని కోరారు, ఈ కార్యక్రమంలో పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# నాగారంలో కోదండరామస్వామి జాతర

ప్రభాతవార్త కోనరావుపేట:



కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో కోదండరామస్వామి ఆలయంలో ఘనంగా మాఘమాస జాతర మహోత్సవం జరిగింది మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు ఉదయం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం దేవాలయ కమిటీ వారు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు సర్పంచ్ అప్పల భూషణం మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య మాజీ జెడ్పిటిసి శ్రీ కుమార్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య బిజెపి మండల అధ్యక్షుడు సర్పంచ్ బాలాజీ సర్పంచులు వివిధ పార్టీ నాయకులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జోగాపూర్‌లో ఘనంగా సీతారాముల స్వామి జాతర

## -భారీగా తరలివచ్చిన భక్త జన సందోహం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ సీతారాముల స్వామి జాతర ఆదివారం ఘనంగా జరిగింది, ప్రతి సంవత్సరం మాఘ మామాస్య రోజున స్వామి వారి జాతరను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, వేకువజామునే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శన అవకాశాన్ని కల్పించారు, స్వామివారిని సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, రాంరావుపల్లి సర్పంచ్ నరాగు ల వాణి గంగ స్వామి బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ నాయకులు గజవాద రాము, పులి మనోహర్, సంతపురి బాలు దర్శించుకుని పూజలు చేశారు, భక్తులకు స్థానిక సర్పంచ్ మహమ్మద్ సహజన్ సమీర్, ఉపసర్పంచ్ గంట మల్లేశం, మాజీ ఎంపిటీసీ కనకయ్య ఆలయ ఉత్స వ కమిటీ అధ్యక్షులు మద్దిరాల ప్రవీణ్, అమరబండ రాజు, జస్వంత్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

# మల్యాలలో రాములోని జాతర

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో వెలసిన పురాతన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం జాతర ఘనంగా జరిగింది, ప్రతి సంవత్సరం మాఘ అమావాస్య రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుంది, ఆలయ అర్చకులు వెంకటరమణాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషే కాలు, ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం భక్తు లకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు, ఈ జాతర ఉత్స వానికి గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

# వేములవాడ వార్త

# సీతారామచంద్రస్వామిని వారిని దర్శించుకున్న మాజీ జెడ్పిటిసి

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామిని చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, మాఘ అమావాస్య ను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు, ఉదయం నుండి పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు, చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు సహజాన్ సమీర్, బొజ్జ మల్లేశం, దూది మనిషా శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచి గంట మల్లేశం నాయకులు నాగం గణేష్, సంతపురి బాలు, పట్టిమల రవి, గదరాశి రాజు, పవన్ గౌడ్ మద్దిరాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు నాణ్యమైన కరెంట్ సరఫరా సెస్ లక్ష్యం

## -సెస్ వైస్ చైర్మన్ తిరుపతి

## -మల్కపేటలో ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



రైతుకు నాణ్యమైన కరెంటు అందించడమే సెస్ ప్రధాన లక్ష ్యమని రాజన్న సిరిసిల్ల జిల్లా సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో లో ఓల్టేజ్ సమస్య దృష్టిలో ఉంచుకొని నూతన విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ ను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రైతు కరెంట్ కష్టాలు తీర్చడం లో ముందు ఉంటామని, ఎలాంటి కరెంట్ సమస్యలైనా న్నా, లో ఓల్టేజ్ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రైతులకు, వినియోగదారులకు తన తో పాటు సెస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారన్నారు. వినియోగదారులు బకాయిలు సకాలం చెల్లించి, సెస్ అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. అయన వెంట ఉప సర్పంచ్ కట్లే బీరయ్య, సెస్ ప్రతినిధులు ఎక్కల్ దేవి పుట్టయ్య, కుంట వెంకటేశం, వార్డ్ సభ్యులు, సెస్ ఏఈ దివ్య, లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం , సెస్ ప్రతినిధులు, రైతులు అంజయ్య, నాగయ్య, పోసయ్య, రాజు, చంద్రయ్య, లచిరెడ్డి, దేవరాజు, దేవయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప ఆలయంలో చల్మెడ ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలో ఆదివారం రామప్ప రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్స వాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహ రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, గ్రామ సర్పంచ్ కదిరి రాజు, ఉప సర్పంచ్ వేముల నాగరాజు, వైస్ ఎంపిపి రవి చంద్ర రావు, గోట్ల కుమార్, నాయిని రవి, మంత్రి రాజేశం, వేముల నాగరాజు, తిరుపతి, అక్ష రాములు, వెంకటసాయి, ఆదిత్య, ప్రమోద్, కార్తీక్, మల్లేశం, కనుకయ్య తదితరులున్నారు.



# వేములవాడ మున్సిపల్‌పై బిజెపి జెండా ఎగురవేయడానికి సిద్ధంగా ఉన్న ప్రజలు

### - బిజెపి రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ మున్సిపల్‌పై బిజెపి జెండా ఎగురవేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని బిజెపి రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. బిజెపి వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక పద్మశాలి సంఘ భవనంలో పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై బిజెపి రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికలు సమీపిస్తే చాలు కాంగ్రెస్ పార్టీకి శంకుస్థాపనలు చేయడం అలవాటుగా మారిందని అన్నారు. గుడి విస్తరణ పేరుతో తలుపులు మూసి అంతర్గతంగా ఏ పనులు జరుగుతున్నాయో, నిధులు ఉన్నాయా, లేవా అనే విషయాలపై స్పష్టత లేకుండా తవ్వకాలు చేపడుతున్నారని మండిపడ్డారు. రోడ్డు వెడల్పు పేరిట ఇళ్లను కూల్చి దాదాపు పది నెలలు గడిచినా పనులు నత్తనడకన సాగుతున్నాయని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వంసమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. అనంతరం వేములవాడ నియోజక వర్గ బిజెపి అభ్యర్థి చెన్నమనేని వికాస్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ కపట నాటకం ప్రజలకు పూర్తిగా అర్థమైందన్నారు. దేశ ధర్మ రక్షణే లక్ష్యంగా ప్రజలు ఆలోచిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండ మల్లేశం, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు సంటి మహేష్, సంటి అంజిబాబు, కోల కృష్ణ స్వామి, వైభవ్ బాలరాజు, రేగుల రాజ్‌కుమార్, రేగుల సంతోష్ బాబు, గడ్డ మీద శ్రీను, వివేక్, మహంకాళి శ్రీను తదితరులున్నారు.




# నాగయ్యపల్లిలో వైభవంగా దుబ్బరాజన్న స్వామి కళ్యాణం

మొక్కులు చెల్లించుకున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్

రథోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు,

పరిసర గ్రామాల ప్రజలు

**ప్రభాతవార్త, వేములవాడ రూరల్:**



రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో కొలువైన శ్రీ దుబ్బ రాజన్న స్వామి వారి శివకళ్యాణ మహోత్సవంను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. అర్చకులు సీతారాం నేతృత్వంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆదివారం తెల్లవారుజామున ఉదయం 5 గంటలకు స్వామివారి శివకళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా, కళ్యాణ ఘట్టాలు భక్తులను పరవశింపజేశాయి. కళ్యాణ అనంతరం నిర్వహించిన రథోత్సవం అత్యంత వైభవంగా సాగి, స్వామివారి రథం గ్రామ వీధుల గుండా సాగుతుండగా భక్తులు హరహర మహాదేవ, దుబ్బ రాజన్న కీ జై అంటూ జయఘోషాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం, గ్రామ వీధులు భక్తజన సంద్రంతో నిండిపోయాయి. జిల్లా నలుమూలల నుంచే కాకుండా పరిసర గ్రామాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దుబ్బ రాజన్న స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా నాగయ్యపల్లి గ్రామం పండుగ కళను సంతరించుకోగా, భక్తుల విశ్వాసం, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా ఈ వేడుక నిలిచిందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాత సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. విప్ ఆది స్వామి వారికి మొక్కులు చెల్లించుకుని, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు. మండల అధ్యక్షుడు వకులాభం శ్రీనివాస్. గ్రామ సర్పంచ్ మల్లేశం, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, తదితరులు ఉన్నారు

## సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

**ఇనుగుర్తి, జనవరి 18, ప్రభాతవార్త:**

ఇనుగుర్తి మండల కేంద్రంలోని అయ్యగారిపల్లి సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన మలిశెట్టి శోభన్ ను ఎస్వీఎస్ఎస్ (శ్రీ వివేకానంద సంక్షేమ సంఘం) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు సర్పంచ్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు బాణాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి మామిడి శోభన్, కోశాధికారి చాంద్ మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన శోభన్, అయ్యగారిపల్లి గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. అనంతరం సర్పంచ్ మలిశెట్టి శోభన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన అయ్యగారిపల్లి ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. నిరంతరం పేద, మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తానని, గ్రామాభివృద్ధే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇదే క్రమంలో వార్డు సభ్యులుగా ఎన్నికైన పడిదెల కరుణాకర్, మామిడి కిరణ్, తండా సంపత్ లను కూడా సంఘం ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు పెద్దబోయిన రవి, పాయిరాల ప్రభాకర్, గంధసిరి సోమయ్య, యాకన్న మరియు సంఘం బాధ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాబిన్‌హుడ్ ఆర్మీ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణి

**గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త**

మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెంలో రాబిన్‌హుడ్ ఆర్మీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వృద్ధులకు, చిన్నారులకు దుప్పట్లు పంపిణి చేసారు. ఈమేరకు ఆదివారం ఆ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం పూర్తిగా సేవాభావంతో నిర్వహించడం జరుగుతున్నదని, ఇందు కొరకు వ్యక్తిగత దాతలతో పాటు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వారి సహకారం అందించారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాల వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ మానవీయ విలువలను బలపరచడమే ఈ కార్యక్రమాల లక్ష్యమన్నారు.

## మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేస్తాం...

### -మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు జనవరి 18 ప్రభాతవార్త**



రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూర్ మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేస్తామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు ఆదివారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో దుబ్బతండ సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కాంగ్రెస్ ఎమ్మెల్యే నిరుపేదలకు ఇవ్వకుండా ఆ కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు కెసిఆర్ కృషితో పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసింది శూన్యమని. ప్రజలు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలని అన్నారు. మున్సిపాలిటీలో ఉన్న 16 వార్డులకు 16 కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు కావున నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి మున్సిపాలిటీ పై బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు....ఈ కార్యక్రమంలో ,పాలకుర్తి ,రాయపర్తి,కొడకండ్ల,పెద్దవంగర, మండలాల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

**ఇనుగుర్తి, జనవరి 18, ప్రభాతవార్త:**



ఇనుగుర్తి మండల కేంద్రంలోని అయ్యగారిపల్లి సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన మలిశెట్టి శోభన్ ను ఎస్వీఎస్ఎస్ (శ్రీ వివేకానంద సంక్షేమ సంఘం) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు సర్పంచ్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు బాణాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి మామిడి శోభన్, కోశాధికారి చాంద్ మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన శోభన్, అయ్యగారిపల్లి గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షి ంచారు. అనంతరం సర్పంచ్ మలిశెట్టి శోభన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన అయ్యగారిపల్లి ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. నిరంతరం పేద, మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తానని, గ్రామాభివృద్ధే తన లక్ష ్యమని ఆయన పేర్కొన్నారు. ఇదే క్రమంలో వార్డు సభ్యులుగా ఎన్నికైన పడిదెల కరుణాకర్, మామిడి కిరణ్, తండా సంపత్ లను కూడా సంఘం ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు పెద్దబోయిన రవి, పాయిరాల ప్రభాకర్, గంధసిరి సోమయ్య, యాకన్న మరియు సంఘం బాధ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం

**తొర్రూరు జనవరి 18 ప్రభాతవార్త:**



మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన మునిగంటి నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ఇంటి వద్ద ఉంటున్న బాధితుడికి ఆదివారం తొర్రూర్ మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో రూ . 22వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మామిండ్లపల్లి నగేష్ మాట్లాడుతూ సంఘ సభ్యులు ఎవ్వరికి ఆపద వచ్చిన ఆదుకుంటామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అదేవిధంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు స్పందించి నాగరాజు చికిత్స కోసం ఆర్థిక సాయం చేయాలనుకున్నవారు.ఫోన్ పే, గూగుల్ పే: 9849060776 నంబర్ కు పంపి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వారి కోరారుఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం గౌరవ అధ్యక్షుడు తంగళ్ళపల్లి విష్ణు, ఉపాధ్యక్షులు పానుగంటి శ్రీనివాస్, ఇటికేల శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకన్న, కోశాధికారి పోలోజు బిక్షపతి, ఇటికేల రాధాకృష్ణ,ఇటికెల వేణు, ఎం. రాహుల్, పెందోట కిషన్, అశోక్, రామక్రిష్ణ, రోజా, 3వ వార్డు సభ్యులు బొమ్మగాని వెంకన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## షటిల్ విజేతలకు బహుమతుల పంపిణి

**గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త**

మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో అక్కడి షటిల్ బ్యాడ్‌మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్స్‌లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేసారు. మొదటి బహుమతి విజేతకు గ్రామానికి చెందిన దివంగత హోమియో అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ స్మారకార్థం ఆయన కుమారులు డాక్టర్ త్రినాధ్, డాక్టర్ భరద్వాజ్‌లు షీల్డు, నగదు అందజేయగా ద్వితీయ బహుమతి గ్రహీతలకు గ్రామపెద్ద దివంగత బీరవెల్లి పుల్లారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, వేణుమాధవరెడ్డిలు షీల్డు, నగదు అందజేసారు. తృతీయ బహుమతిని గ్రామానికి చెందిన కంకటి ఉప్పలయ్య అందజేసారు. అనంతరం బహుమతి దాతలను నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సుహాసినిఅభిరాం, ఉపసర్పంచ్ బూరుగు సాయికుమార్, మాజీ సర్పంచ్ తులసీరాంతో పాటు ముక్తేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలం లోని దమ్మన్నపేట లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రముఖ వైద్యులు, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి, డా. ఇనుగుర్తి రాజశేఖర్, డా. ఆగంతం నరేష్, డా. రేగుంట ప్రశాంత్ రోగులను పరీక్షించి బీపీ ,షుగర్, ఈ సిజి, దంత పరీక్షలను నిర్వహించారు. అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులను అందజేశారు. 355 మంది రోగులకు ఉచిత చికిత్సలు అందించారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన వైద్యులను గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామస్తులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మన్నపేట సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డి, ఉప సర్పంచ్ మామిడిపెల్లి శ్రీమతి రమేష్, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణారెడ్డి, బీ ఆర్ ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పుట్టినరోజు వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పుట్టినరోజు వేడుకలు ఆదివారం జగిత్యాల పట్టణ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కేక్ కట్ చేసి అరటి పండ్లు పంపిణీ చేశారు అనంతరం జగిత్యాల జిల్లా అధ్యక్షులు సాయిని పాపన్న మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ 2028లో రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న తీన్మార్ మల్లన్న కి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను పోషించని కొడుకులకు కౌన్సిలింగ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

కన్న తల్లిదండ్రులను పోషించని కొడుకులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సి లింగ్ చేయడంతో వారు తమ తల్లి దండ్రుల ను పోషిస్తు, బాగోగులు చూ సుకుంటామని సమ్మతించి ఒప్పంద పత్రాలు సమర్పించి వెంట తీసుకెళ్లారు. జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయ కౌన్సి లింగ్ కేంద్రానికి ఆదివారం జగిత్యాల, మల్యాల, ధర్మపురి, మండల కేంద్రా లకు చెందిన కొడుకులను తల్లి దండ్రుల అభ్యర్థన మేరకు పిలిపించి కౌన్సి లింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా కార్యదర్శి విశ్వనాథ్, హన్మంత రెడ్డి, ప్రకాష్ రావు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన సీనియర్ నాయకులు గట్టు సతీష్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన సీనియర్ నాయకులు గట్టు సతీష్ .ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.



## మృతుని కుటుంబానికి సాయం అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం, జైన గ్రామానికి చెందిన కుంటాల లింగన్న అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా, మృతుడి కుటుంబానికి రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రూ.15 వేలు ఆర్థిక సాయం అందించారు. అంబులెన్స్ తోపాటు ఇతర ఖర్చుల కోసం రూ.15 వేలను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుంట సుధాకర్ కు మంత్రి పంపించగా, వాటిని మృతిని కుటుంబ సభ్యులకు అందించారు.

## చేనేత ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్

పెగడపల్లి , ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామానికి చెందిన ఆడెపు శ్రీనివాస్ ను జగిత్యాల జిల్లా చేనేత ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. హైదరాబాదులో నిర్వహించిన స్థానిక సంస్థలలో గెలిచిన పద్మశాలి అభ్యర్థులకు సన్మాన మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యుల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

ధర్మపురి, ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని స్థానిక టిడిపి నాయకులు అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలో ఆదివారం టిడిపి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి కూడలి వద్ద ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, పలువురు నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు వుప్పుల రామకృష్ణయ్య, నాయకులు తిర్మందాస్ శ్రీనివాస్, రాజశేఖర్, పుల్లయ్య, శంకరయ్య, భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని వాలీబాల్ క్రీడాకారులకు మండల కేంద్రానికి చెందిన 13 వ వార్డు సభ్యురాలు చెవుల మద్ది లలిత మల్లేష్ ఆదివారం టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దృఢత్వం తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని యువత చదువు తో పాటు క్రీడలపై దృష్టి సారించి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త



## సర్పంచుల పోరం అధ్యక్షులుగా ఓరగల అరుణ శ్రీనివాస్

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండల సర్పంచ్ ఫోరం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఒరుగల అరుణశ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఐతరవేని లక్ష్మణ్ ,మోకేనపెల్లి గోపాల్, ప్రధాన కార్య దర్శిగా జీల రాకేష్ యాదవ్ ,సంయుక్త కార్యదర్శిగాముంజ మల్లేశ్వరి మధుకర్ ,కోశాధికారిగా కాపరవేని చామంతినవీన్, అధికార ప్రతినిధిగా ఇస్లావత్ రమేష్ నాయక్ ,సలహాదారుగా సంధి రాజమణిమల్లారెడ్డి ,కార్యవర్గ సభ్యులుగావెల్మ బలరాం రెడ్డి ,కాశవెని కుమార్ ,పులి రాజేశం, మ్యాకల అంజమ్మమల్లయ్య ,బండారి మనెమ్మశ్రీనివాస్ ,అమిరిషెట్టి లక్ష్మీనారాయణ ,ధనియాల రజితసురేష్, మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, నాయకులు కడారి తిరుపతి, చాట్ల విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని రాములపల్లి గ్రామం లో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను సర్పంచ్ అమెరిశెట్టి లక్ష్మి నారాయణ పర్యవేక్షణలో తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధుకర్, వార్డు సభ్యులు మమత ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు కట్ల శ్రీనివాస్, కుంట మురళి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఆరవెల్లి గ్రామానికి చెందిన మంద దేవయ్య రూ.26 వేలు, పాయిరాల శిరీష రూ. 29వేల సీఎం సహాయనిది చెక్కులను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ జగిత్యాలలో ఆదివారం అందించారు. సీఎం సహాయనిధి చెక్కుల మంజూరుకి కృషి చేసిన ఎమ్మెల్సీ రమణకు ఆరవెల్లి సర్పంచ్ ఉప్పు లంచ భవాని లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు.

# కేటీఆర్‌కు హ్యాట్రిక్ విజయాన్ని కానుకగా ఇద్దాం

- జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్
- మున్సిపల్ ఎన్నికల నగారా..
- శ్రేణులకు సమరశంఖం





గోదావరిఖని , ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని, మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు హ్యాట్రిక్ విజయాన్ని గిఫ్ట్‌గా ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శ్రీలక్ష్మి ్మ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రజా వ్యతిరేక పాలనపై పోరాడాలిఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ.. గడిచిన రెండేళ్లలో రామగుండంలో అభివృద్ధి శూన్యమని, కేవలం కూల్చివేతలు, రాక్షస పాలన మాత్రమే సాగుతోందని మండిపడ్డారు. అభివృద్ధి సాకుతో కమీషన్ల కోసం చిరు వ్యాపారుల పొట్టకొట్టి, వారి దుకాణాలను కూల్చి రోడ్డున పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత పాలనను, అభివృద్ధి ముసుగులో జరుగుతున్న దౌర్జన్యాలను ప్రతి డివిజన్ లో ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.అభివృద్ధిని వివరించండి.. విజయం సాధించండికేసీఆర్ హయాంలో రామగుండం ఏ విధంగా అభివృద్ధి చెందిందో ప్రజలకు గుర్తు చేయాలని ఆయన కోరారు. "కాంగ్రెస్ నాయకులు కొత్తగా చేసింది ఏమీ లేదు, బిఆర్ఎస్ హయాంలో మొదలుపెట్టిన పనులకే కొబ్బరికాయలు కొడుతూ కాలక్షేపం చేస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. 60 డివిజన్లలో అభ్యర్థుల ఎంపిక శాస్త్రీయంగా, సర్వే నివేదికల ఆధారంగానే ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి, నాయకులు కౌశిక హరి, మూల విజయ రెడ్డి, గోపు అయిలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, అభిషేక్ రావు, పి.టి స్వామి తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలంతా ఐకమత్యంతో సైనికుల్లా పనిచేసి గులాబీ జెండాను రెపరెపలాడించాలని నేతలు ఆకాంక్షి ంచారు.

# పేదలకు సొంతింటి కల సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే విజయరమణ రావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కల సాకారం అవుతోందని,. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం సుల్తానాబాద్ పట్టణంలోని 10, 12వ వార్డుల్లో అర్హులైన 47 మంది లబ్దిదారుల ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు భూమి పూజ చేసి ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పట్టణంలో సొంతిల్లు లేని పేద ప్రజలు అనేక మంది ఉన్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఇంటి ఓనర్లను చేస్తామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరిట పేదలను మోసం చేసిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ పేదలకు ఒక్క ఇళ్లు కూడా అందించలేదని, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని గుర్తు చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రమేష్, మున్సిపల్ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,అంతటి అనయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, బిరుదు కృష్ణ, ఉట్ల వర ప్రదీప్ , దామోదర్ రావు, శ్రీనివాస్, చిలుక సతీష్, సామల యమున, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేరుగు జ్యోతి, ఇప్పకాయల స్వప్న, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కరెంటు కష్టాలు..

- కాలిపోతున్న కరెంటు మోటార్లు ⦿ఎండిపోతున్న పంట పొలాలు
- పట్టించుకోని కరెంటోళ్లు ⦿13 నెలలుగా లో వోల్టేజ్ సమస్య
- రైతు పట్ల చులకనగా చూస్తున్న సెస్ ఏఈ
- ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న రైతులు






కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కరెంటు కష్టాలు రైతులను నిత్యం వెంటాడుతూనే ఉన్నాయి. కరెంటు కష్టాలతో పాటు అధికారుల నిరక్ష్యం తోడు కావడంతో వ్యవసాయం చేయడం రైతుకు ప్రశ్నార్థకంగా మారింది. కరెంటు సమస్య ఉందని కరెంటులో దగ్గరకు పోతే నిరక్ష్య సమాధానం ఎదురవడంతో రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. అందులో భాగంగానే మండలంలోని సుద్దాల గ్రామంలో కరెంటు సమస్యతో రైతు సతమతమవుతున్నాడు. 13 నెలలుగా లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న సెస్ అధికారులు పట్టించుకోవడం లేదు. సుద్దాల శివారులో ఉన్న పంట పొలాలకు అందించే విద్యుత్ సరఫరా ట్రాన్స్ఫార్మర్ కు 39 మోటార్ కనెక్షన్లు ఉండగా, నిత్యం అధిక లోడుతో తరచూ కరెంటు మోటార్లు కాలిపోతున్నాయి. అధికలోడు సమస్య తీరాలంటే అదనంగా నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసుకోవాలని సెస్ అధికారులు రైతులకు సూచించారు. దీంతో 9 మంది రైతులు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం గత ఏడాది డిసెంబర్ మాసంలో అప్పులు చేసి రూ. 55 వేలు చెల్లించగా, తిరిగి ఒక్కొక్కరు 3 హెచ్ పి, 5 హెచ్ పి కరెంటు కనెక్షన్ కోసంరూ. 8 వేల నుంచి రూ. 9వేలు చెల్లించారు. దీంతో అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి, కనెక్షన్ ఇవ్వడంలో కొర్రీలు పెడుతున్నారు. 13 నెలలుగా తొమ్మిది మంది రైతులు పంటలు ఎండిపోతున్నాయని, మోటార్లు కాలిపోతున్నాయని సెస్ ఏఈ దివ్య వద్దకు వెళ్లి మొర పెట్టుకున్న పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. కరెంటు కనెక్షన్ ఇవ్వద్దని, తమకు ఫిర్యాదు అందిందని అందుకే కనెక్షన్లు ఇవ్వడం లేదని నిరక్ష ్యం సమాధానం చెబుతుందన్నారు. తనపై కలెక్టర్ కు, ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన ఏమి కాదని ఏఈ రైతుల పట్ల చులకన చేసి మాట్లాడుతుందన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించకుంటే సెస్ ఏఈ దివ్య, లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం ల పై ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఫిర్యాదు చేస్తామని రైతు లు కచ్చకాయల బాలరాజ్, ఎర్రవెల్లి నాగరాజ్, వీరటి రమేష్, పుట్టపర్శయ్య,పల్లి రాములు, పుట్ట బాలమల్లు, నీరటి దాసు, కాదాసు సంజీవ్, సత్తయ్య, రాకేష్, అల్వాల రవి, ఎర్రవెల్లి రవి, బొడ్డు రమేష్, కచ్చకాల పర్శయ్యలు తెలిపారు.

## వైభవంగా మల్లారెడ్డిపేట
# జాతర మహోత్సవం

-అంజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

-పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:





మాండవ్య నది తీరాన కొలువైన గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట శ్రీ వీరాంజనేయ స్వామి జాతర మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ప్రతి ఏటా మాఘమావాస్య పర్వదినం పురస్కరించుకొని జరిగే అంజన్న జాతర మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అంజన్నను దర్శించుకున్నారు. జాతర మహోత్సవానికి వివిధ రాజకీయ, పరిపాలనా, ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి అజయ్ శర్మ వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, మాజీ టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, జిల్లా కాంగ్రెస్, బిఆర్ఎస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, తోట ఆగయ్య, డీఎస్పీ నాగేంద్ర చారి, సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, కాంగ్రెస్, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు హమీద్, వెంకటస్వామి గౌడ్, బీసీ సంక్షేమ సంఘ అధికార ప్రతినిధి పర్స హన్మండ్లు, సీఐ శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఎస్సై అనిల్ కుమార్ లు పాల్గొన్నారు. మాఘమావాస్య పర్వదినం కావడంతో ఉదయం నుండే భక్తులు బారులు తీరి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతర మహోత్సవం పురస్కరించుకొని ఆలయ పరిసరాల్లో పలు దుకాణాలు వెలిసి జాతర సందడి నెలకొంది. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ జక్కు నారాయణ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని లింగన్నపేట నది తీరాన ఉన్న ఆంజనేయ స్వామి జాతర ఘనంగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త :

జిల్లా కేంద్రం విద్యా నగర్ ఎడ్లంగడి సమీపంలోని, శ్రీ సీతా రామాం



జనేయ దేవాలయంలో, అన్నపూర్ణ సేవాసమితి, వారు అన్న ప్రసాద వితరణ ఈ ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎల్ రమణ హాజరై అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ నీ శాలువాతో సన్మానించారు. అన్నపూర్ణ సేవా సంస్థ సభ్యులు గత 20 రోజుల క్రితం ఎన్నికైన పాత్రికేయులు అందరినీ శాలువాతో సన్మానించారు. అనంతరం అధిక సంఖ్యలో జనాలు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చక బృందం, ఆలయ ఈవో, భక్తులు,మాతలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.